

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 14 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 20


## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వరంగల్ తూర్పు నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయం

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ

తూర్పు నియోజకవర్గంలో రూ.3 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



వరంగల్, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ తూర్పు నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు డివిజన్లలో రూ.3 కోట్ల తో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ముందుగా వరంగల్ మిగతా 2లో..

## మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయండి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్

జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్లో 82658 కేసులు

హనుమకొండలో 57013 కేసులు పరిష్కారం

యాక్సిడెంట్ కేసుల్లో 9 కోట్లకు పైగా నష్టపరిహారం చెల్లింపు



2 లో

## యూరియా కోసం రైతు ఆత్మహత్యాయత్నం



కొత్తగూడ సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్ ( సూర్య): కొత్తగూడ మండల కేంద్రంలో మల్లెల నర్సయ్య అనే రైతు తాను పది ఎకరాలు వ్యవసాయం చేస్తున్నాడు, సరైన సమయానికి యూరియా వెయ్యాలని మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొగళ్లపల్లి కి కొత్తగూడ సబ్ సెంటర్ కి తిరిగి తిరిగి మిగతా 2లో..

## నగరాభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

నగర మేయర్ గుండు సుధారాణి

5 లో



గొల్లబుద్దారం ఎస్టీ హాస్టల్ లో ఇద్దరు విద్యార్థులకు

## విద్యుత్ షాక్

జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలింపు

వార్డెన్ తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం



2 లో

## భూపాలపల్లి కేటీకే 6 ఇంక్ లైన్ లో ప్రమాదం

రూఫ్ బోల్ట్ కూలడంతో కార్మికుడికి తీవ్ర గాయాలు

ఆస్పత్రికి తరలింపు








## యూరియా కోసం

# రైతు ఆత్మహత్యాయత్నం

మొదటి పేజీ తరువాయి..

చివరికి పంట ఎర్రబడుతుందని మనస్థాపంతో వ్యవసాయం పొలం దగ్గరికి వెళ్లి ఈసారి వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడి కూడా రాదు అని మనస్థాపంతో గడ్డి మందు తాగాడు.. హుటా హుటిన అంబులెన్స్ లో కొత్తగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## భూపాలపల్లి కేటీకే 6 ఇంక్ లైన్ లో ప్రమాదం





భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్: భూపాలపల్లి కోల్ బెల్టు పరిధిలోని కేటీకే 6 ఇంక్ లైన్ లో టాప్ రూఫ్ బోల్ట్ కోలడంతో రాదండి మొండయ్య నెంబర్ 02351685 అనే సింగరేణి కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న సింగరేణి అధికారులు సహచర కార్మికులు ఆ రూఫు బోల్ట్ కూలి గాయాలైన కార్మికుల్ని హుటాహుటిన భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా కేటీకే 6లో15 లెవెల్ వన్ సిమ్ లో విధులు నిర్వహిస్తున్న మొండయ్యపై ఒక్కసారిగా పై కప్పు నుండి 6 ఫీట్ల బండ ఆయన పై పడడంతో ఎడమ కాలు మోకాలు తొంటి భాగం పూర్తిగా విరిగిపోయింది. ప్రస్తుతం మొండయ్యకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్,మోటపలుకుల రమేష్ లు ఆస్పత్రికి వెళ్లి మొండయ్యను పరామర్శించారు.

## గొల్లబుద్దారం ఎస్టీ హాస్టల్ లో ఇద్దరు

# విద్యార్థులకు విద్యుత్ షాక్

### జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలింపు

### వార్డెన్ తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

### వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్: వార్డెన్ నిర్లక్ష్యం వల్ల ఇద్దరు విద్యార్థులు విద్యుత్ షాక్ కు గురయ్యారు. శనివారం భూపాలపల్లి మండలంలోని గొల్ల బుద్ధారం ఎస్సీ వసతి గృహంలో వసతి గృహం వార్డెన్ రాంగోపాల్ రెడ్డి చెట్ల కొమ్మలను తొలగించమని 9వ తరగతి విద్యార్థి రాజేందర్ తో పాటు మరొక విద్యార్థిని ఆదేశించడంతో చెట్ల కొమ్మలు నరుకుతున్న క్రమంలో విద్యుత్ షాక్ కు గురయ్యారు. వెంటనే రాజేందర్ అనే విద్యార్థిని జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మరో విద్యార్థి వసతి గృహం లోనే ఉంచారు. వార్డెన్ తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువుకునే విద్యార్థులతో చెట్ల కొమ్మలు నరికించడం సరైంది కాదని వార్డెన్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన





మొదటి పేజీ తరువాయి..

తూర్పులోని జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 21వ డివిజన్ ఎల్ బి నగర్ లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైన్స్ పనులకు, కాశిబుగ్గ లో రూ.150 లక్షలతో నిర్మించే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి, రూ 50 లక్షలతో నిర్మించే సిసి రోడ్ పనులకు, 26వ డివిజన్ గిర్మాజీపేట లో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లు, డ్రైన్స్ పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్లు మహ్మద్ ఫుర్ఖాన్, ఓని స్వర్ణలత భాస్కర్, బాల్నే సురేష్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ , బల్దియా ఈఈ సంతోష్ బాబు, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయండి



వరంగల్ లీగల్ సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి,అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కె లక్ష్మణ్ న్యాయవాదులకు సూచించారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా న్యాయ సేవ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మధ్యవర్తిత్వ ప్రయోజన బ్యానర్ ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జస్టిస్ కె లక్ష్మణ్ మాట్లాడుతూమధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి కక్షిదారులు పూర్తి సహకారం అందించాలన్నారు.వివిధ కోర్టుల్లో పేరుకుపోయిన పాత సివిల్ కేసులపై న్యాయమూర్తులు దృష్టి సారించాలని, మధ్యవర్తిత్వం ద్వారా ఆయా కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. న్యాయవాదులు మధ్యవర్తిత్వంతో పెండింగ్ కేసుల పరిష్కారంలో చొరవ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయ మూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్స్ వి.బి.నిర్మలా గీతాంబ, పట్టాభి రామారావు, కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, హనుమకొండ జిల్లా కలెక్టర్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ మెంబర్లు, ఉమ్మడి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

**జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం**

జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో 8 పరిష్కార బెంచ్ లు,అలాగే నర్సంపేట కోర్టు ప్రాంగణంలో రెండు పరిష్కార బెంచ్ లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మొత్తం 82658 కేసులను పరిష్కారం చేశారు. ఇందులో సివిల్ కేసులు 26, మోటారు ప్రమాద బీమా కేసులు 24 పరిష్కారం కాగా ఆయా బాధిత కక్షిదారులకు బీమా సంస్థలు రూపాయలు 2 కోట్ల 15 లక్షల 44 వేల 176 లను నష్టపరిహారంగా అందించాయి. అలాగే పెండింగ్ క్రిమినల్ కేసులు 5912, అలాగే బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు 76,720 పరిష్కారం కాగా ఆయా రుణగ్రస్తులు బ్యాంకులకు బకాయి పడిన రూపాయలు 2,28,82,709/- లను చెల్లించి రుణ విముక్తులయ్యారు.అలాగే హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో 8 పరిష్కార బెంచ్ లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మొత్తం 57013 కేసులను ఇందులో సివిల్ కేసులు 71 అలాగే మోటారు ప్రమాద బీమా కేసుల్లో ఆయా బాధిత కక్షిదారులకు బీమా సంస్థలు రూపాయలు 7 కోట్ల 31 లక్షల 55 వేల 967 లను నష్టపరిహారంగా చెల్లించాయి. అలాగే క్రిమినల్ కేసులు 18412, బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు-38,379 పరిష్కారం కాగా ఆయా బ్యాంకులకు బకాయి పడిన రుణగ్రస్తులు రూపాయలు 1,15,56,828/- లను చెల్లించి రుణ విముక్తులయ్యారు.లోక్ అదాలత్ సందర్భంగా వినూత్న లయన్స్ క్లబ్ తరపున అధ్యక్షులు డేవిడ్ రాజ్ కుమార్ సుమారు 300 పులిహోర ప్యాకెట్లు కక్షిదారులకు అందించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

### 90 వేల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

మంగపేట, సెప్టెంబర్ 13, సూర్య (మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంకి గంజాయి తరలిస్తున్న వ్యక్తులను మంగపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, స్థానిక ఎస్ ఐ తిరునగరి వెంకటరంగ సూరి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 12 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు మండలం నుంచి ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఆటోలో తరలిస్తున్న మణుగూరుకు చెందిన సతీష్ ,సాగర్ ఖలీమ్, దుర్గాప్రసాద్ మరియు శ్రీనాథ్ ని వాహన తనిఖీలో భాగంగా బ్రాహ్మణపల్లి చెక్ పోస్ట్ వద్ద పట్టుకొని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. రమణక్కపేటకు చెందిన శ్రీను అనే వ్యక్తికి ఇవ్వడానికి వస్తు పట్టు పడ్డారని, గంజాయి విలువ సుమారు 90 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఎవరైనా గంజాయి సేవించిన అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని, ఎవరిని ఉపేక్షించేది లేదని, గంజాయి గురించి ఇన్ఫర్మేషన్ ఇస్తే తగిన పారితోషికం ఇస్తామని తెలిపారు.





# అధైర్యపడద్దు అండగా నేనున్నా

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

మల్హర్,సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : మండలంలో ఇటీవ మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి ఓదార్చారు. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో కేసారపు సమ్మయ్య, ఆకుల పెద్ద పోచాలు, కోట మణిలు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి వారికీ ధైర్యం చెప్పి అధైర్యపడద్దు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని భరోసా కల్పించారు. అలాగే మల్హారం గ్రామంలో కోరుగంటి ప్రశాంత్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, మాజీ ఎంపిటిసి కల్పన మొగిలి, యువత మండల అధ్యక్షులు జాగిరి హరీష్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### ప్రాథమిక సహకార సంఘం కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి



తాడ్వాయి సెప్టెంబర్ 13మేజర్ న్యూస్ సూర్య : రైతులు యూరియా కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వ్యవసాయ అధికారితో యూరియా గురించి మాట్లాడి దిగుమతి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు యూరియా 1200 మెట్రిక టన్నుల యూరియా మండలానికి వచ్చింది అయితే గత ఏడాది ఇదే సమయానికి 1000 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది కొరత ఏర్పడలేదని, ఇప్పుడు మండలంలో ఇరవై వేల ఎకరాల పంట సాగులో ఉండగా అందులో 9150 ఎకరాలు వరి సాగులో ఉన్నదని, 7500 ఎకరాలు మొక్కజొన్న,2500 ఎకరాలు పత్తి మిగిలిన ఎకరాల్లో ఇతర పంటల సాగులో ఉన్నదని గత ఏడాది కంటే ఈ ఏడాది మొక్కజొన్న సాగు ఎక్కువ అయినందున వరి పంటకు ఒక యూరియా బస్తా అవసరం అయితే మొక్కజొన్న పంటకు 3 బస్తాల యూరియా అవసరం పడుతున్నందున కొద్దిగా యూరియా కొరత ఏర్పడిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియా కొరత గురించి స్పష్టంగా చెప్పి,వెంటనే కావలసిన యూరియాను తక్షణమే పంపించాలని కోరారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలని యూరియా కొరతను సాకుగా చూపిస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని,ప్రజల వారి మోసపూరిత,మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు. ప్రతి ఒక్క రైతుకు ఇంకొక రెండు మూడు రోజుల్లో యూరియా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్, ఏఈఓ ప్రసాద్, సీఈఓ స్వాతి, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు వృద్ధుల పెన్షన్లు పెంచాలి

### 15 న తహసీల్దార్ కార్యాలయ ముట్టడి జయప్రదం చేయండి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ



మల్హర్, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు, వృద్ధులు, వితంతు పింఛన్లు వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, జిల్లా ప్రధాన ప్రధాన కార్య దర్శి కేసారపు నరేష్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వృద్ధులు వితంతులకు గీత, చేనేత, బీడీ కార్మికులకు రూ 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6,000 వరకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న మండల కేంద్రమైన తాడిచెర్ల లో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమానికి మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వృద్ధులు వితంతువులు గీత, చేనేత, బీడీ కార్మికులు, వికలాంగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# జై భీమ్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

పరకాల, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: వెల్లంపల్లి గ్రామంలో జై భీమ్ యూత్ సొసైటీ అధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. క్యాంప్ లో భాగంగా అధ్యక్షులు బొట్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తీవ్ర అనారోగ్యాల భారిన పడి విష జ్వరాలు అధికం అవుతున్నందున ప్రైవేట్ ఆసుపత్రి కి వెళ్లి వైద్యం చేయించుకోలేని వారి మేలు కోరి ప్రముఖ వైద్యులు, గోల్ మెడలిస్ట్ డాక్టర్ కె. విశ్వంత్ రెడ్డి జనరల్ , డయాబెటిక్ ఫిజీషియన్ చే కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించారు. క్యాంపులో ఉచిత కన్సల్టేషన్, రక్త పరీక్షలు , ఉచిత మందుల పంపిణీ చేశారు. అలాగే డెంటల్ సంబంధిత వ్యాధులకు డాక్టర్ ఎం బాపురావు ఎండీఎస్ చే వైద్యం అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ ఇంచార్జీలు కాకి శరత్ చంద్ర, మచ్చ చందర్, పెండేల అజయ్ , సలహాదారు కాకి సతీష్, కార్యదర్శి బరిగెల విజేందర్, ఉపాధ్యక్షులు బరిగెల శ్రీను, కార్యవర్గ సభ్యులు మచ్చ టెనం, భవేష్ , సుమంత్, దుర్గప్రసాద్, పవన్ , స్టీఫెన్, రజినీకాంత్, బొట్ల రమ్య , గ్రామ మాజీ సర్పంచ్ గంట సమ్మిరెడ్డి, ఉప సర్పంచ్ లతవిక్రమ్, గ్రామ పెద్దలు కేతపాక రవి , ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వనవాసి ఉచిత వైద్య శిబిరం



మంగపేట, సెప్టెంబర్ 13, సూర్య (మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. వాగొడ్డుగూడెంలో 27 మందికి మరియు కొత్తచీపురుదుబ్బ గ్రామంలో 70 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ గొరట్ల అశోక్, ప్రఖండ ప్రముఖ్ చౌలం సాయిబాబు, మెడిసిన్ డిస్ట్రి బ్యూటర్, పండా జగదీశ్, గ్రామస్తులు తాటి. సారయ్య, అంగన్వాడీ టీచర్ కొమరం చంద్రకళ, ఆశా వర్కర్ పాయం పార్వతి, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు గట్టిపల్లి అర్జున్, మరియు పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ టీచర్ తాటి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్లతో రవాణా సౌకర్యం

### మౌలిక వసతులు కల్పనకు కృషి
### రూ.903 లక్షలతో గ్రావెల్, బీటీ రోడ్లు
### నాపాక దేవాలయ నిర్మాణ పనులకు
### శంకుస్థాపనలో ఎమ్మెల్యే జీఎస్సార్



చిట్యాల, సెప్టెంబరు 13 మేజర్ న్యూస్: పల్లెల్లో రవాణా సౌకర్యాలను బలోపేతం చేసేందుకు అంతర్గత రహదారుల పనులు వేగవంతం చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఒడితల నుండి మొరంచవాగు వరకు రూ.50 లక్షలు ఆర్ అండ్ బీ రోడ్డు, ఒడితల నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు రూ. 50 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, జడల్ పేట గ్రామంలో జడల్ పేట నుండి పాసిగడ్డ తండా వరకు రూ. 162 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, రామచంద్రాపూర్ గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.30 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, పంచాయతీ రాజ్ రోడ్డు గుంటూరు పల్లి నుండి చిట్యాల రోడ్డు వరకు రూ.144 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, చింతకుంటరామయ్యపల్లి గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.100 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, రామచంద్రాపూర్ నండి శాంతినగర్ వరకు రూ. 30 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, నాపాక దేవాలయం నుండి మామిడితోట వరకు రూ.40 లక్షలు, ఎస్సీ కాలనీ నుండి మొరంచ బ్రిడ్జి వరకు రూ. 20 లక్షలు, చెంచుకాలనీ నుండి పాశిగడ్డ తండా వరకు రూ. 2. 07 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, నాపాక సర్వతో భద్ర ఆలయంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. అనంతరం రూ.100 లక్షలతో ఆలయం లో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు శంకు స్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమ్మడి శ్రీదేవి, ఎంపీడీవో జయశ్రీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొకిరాల మధు వంశీకృష్ణ, నాయకులు కామెడి రత్నాకర్ రెడ్డి, చిలకల రాయకోమూరు, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య, మన్నెం శ్రీనివాసరావు, పువ్వాటి వెంకటేశ్వర్లు, నక్క భాస్కర్,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## డాక్టర్ పగడాల పరామర్శ

పరకాల, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలో 51వ బూత్ బిజెపి నాయకులు పుల్ల రాజు తండ్రి పుల్ల సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా పరకాల మున్సిపాలిటి 20వ వార్డు పన్నాసింగ్ అన్న సర్దార్ దిలీప్ సింగ్ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, నాయకులు మార్త రాజభద్రయ్య,కుక్కల విజయ్ కుమార్, మార్త బిక్షపతి, వేనిశెట్టి శారద, ఆకుల రాజేందర్, ఆకుల రాంబాబు, దామ సతీష్, తనక విక్రం, బొచ్చు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నగరాభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి



## నగర మేయర్ గుండు సుధారాణి

## కేరళ అర్బన్ కాంక్లేవ్- 2025 సదస్సులో ప్రసంగించిన మేయర్

### గ్రేటర్ వరంగల్లో వేగవంతమైన స్థిరమైన అభివృద్ధి, సామాజిక పురోగతి కొరకు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించిన మేయర్

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగరాభివృద్ధి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. కేరళ ప్రభుత్వం తొలి సారిగా కేరళ అర్బన్ కాంక్లేవ్- 2025 పేరుతో నిర్వహిస్తున్న సదస్సు లో మేయర్ గుండు సుధారాణి పాల్గొని రెండవ రోజు (శనివారం) గ్రేటర్ వరంగల్ నగరం లో వేగవంతమైన పట్టణీకరణ సమష్టి స్థిరమైన అభివృద్ధి, సామాజిక పురోగతి కొరకు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూలంకషంగా వివరించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి వరంగల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా వరంగల్ మాస్టర్ ప్లాన్ ను ఆమోదించారని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యు జి డి ఏర్పాటుకు ఇప్పటికే రూ 4170 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకొంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, హుజురాబాద్ వద్ద రూ.150 కోట్ల వ్యయంతో 25 ఎకరాల స్థలంలో 6 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లాంట్ను నెలకొల్పుటకు చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా నగరంలో ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి పి లు, ఎస్టీపీలు, బయో మైనింగ్ తో పాటు బయో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు విండ్రో కంపోస్టు యూనిట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో కూరగాయల వ్యర్థాలతో బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ నగర ప్రాంతాల్లో వరదల నియంత్రణ, భూగర్భజలాల రీఛార్జ్ మరియు పర్యావరణ పరిరక్షణకు, పర్యాటకులను ఆకర్షించే విధంగా స్పాంజ్ పార్కుల ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ లోని (ఇన్టిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్) ద్వారా పారిశుధ్యం, వాతావరణ మానిటరింగ్ వాయువు, శబ్దం, వర్షపాతం, ఉష్ణోగ్రత వంటి వాతావరణ సంబంధిత డేటా సేకరణతో పాటు డిజిటల్ మునిసిపల్ సేవల మెరుగుదల, అత్యవసర స్పందన, విపత్తుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి సేవలు అందిస్తున్నామని అన్నారు. బల్దియా తరపున ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల తో పాటు రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేయడానికి నూతనంగా తీసుకువచ్చిన బిల్ నౌ లో అఐ టెక్నాలజీ వినియోగిస్తూ అధునాతన సాంకేతికతను తీసుకురావడం జరిగిందని తెలిపారు. కార్పొరేషన్ స్వయం సమృద్ధి సాధించడానికి ల్యాండ్ లేఔట్స్ ద్వారా ఓపెన్ స్పేసెస్ లలో పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందని, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ విధానంలో అభివృద్ధి పనులు చేపడుతూ కేటాయించి ఆర్థిక వనరులను పెంపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నగరానికి మంజూరుచేసిన స్టాంపు డ్యూటీ నిధులను నగర అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ స్వయం సమృద్ధిని సాధించడానికి చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ప్రజల నుండి పన్నులను వసూలు చేయడం భువన్ యాప్ ద్వారా ప్రాపర్టీని అస్సెస్ చేయడం, మై జిడబ్ల్యూ ఎంసీ ఆప్ ద్వారా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం జరుగుతున్నదని అన్నారు. జిడబ్ల్యూఎంసీ బడ్జెట్ లో ప్రతీ ఏటా 10 శాతం గ్రీనరీ అభివృద్ధికి నిధులు కేటాయించి పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంచుతున్నట్లు తెలిపారు.జీ డబ్ల్యు ఎం సి ఆస్తి పన్ను చెల్లింపుల కోసం డిజిటల్ బార్కోడ్లను (క్యూ ఆర్ కోడ్లు) ఉపయోగించే విధానాన్ని రాష్ట్రంలోనే తొలి సారిగా ప్రవేశపెట్టి పన్ను చెల్లింపు దారులు మొబైల్ యాప్లు, ఆన్లైన్ పోర్టల్ల ద్వారా తక్షణమే చెల్లించడానికి అసెస్మెంట్ నోటీసులపై కోడ్ను స్కాన్ చేయడం ద్వారా చెల్లించే వెసులుబాటు కల్పించినట్లు మేయర్ తెలిపారు. సదస్సులో మంత్రులు, పలు నగరాల మేయర్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ కె. లక్ష్మణ్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు. హనుమకొండలోని ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ హైదరాబాద్ నుండి హనుమకొండ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్దకు చేరుకోగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ తో జిల్లా కలెక్టర్ తో పాటు హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ పట్టాభి రామారావు, జస్టిస్ నిర్మలా గీతాంబ భేటీ



అయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వెయ్యి స్తంభాల ఆలయంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ

### ఆలయ ప్రాంగణంలోని మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠించేందుకు అనుమతి కోరిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

### దర్శనాల కోసం రాత్రి 9 గంటల వరకు అదనపు సమయాన్ని కోరిన ఎంపీ



హనుమకొండ, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో ఈ నెల 22 నుండి వచ్చే నెల 02 తేది వరకు ఎంతో వైభవంగా నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలోని మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అనుమతి కోరారు. ప్రతి ఏడాది లక్షలాదిమంది భక్తులు వేయి స్తంభాల ఆలయంలోనే అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి విగ్రహన్ని ప్రతిష్టించడంతో పాటు ప్రత్యేకంగా రాత్రి 9 గంటల వరకు దర్శనాలకు అదనపు సమయాన్ని కల్పించాలని పురావస్తు శాఖ అధికారులను ఎంపీ కోరారు. ఈ మేరకు ఎంపీ డా. కడియం కావ్య అభ్యర్థన పట్ల వెంటనే స్పందించిన పురావస్తు శాఖ అధికారులు, ఈ ఏడాది ముందస్తుగానే అనుమతులు ఇచ్చారు. ఈ అనుమతితో భక్తుల సౌకర్యంగా దర్శనం చేసుకుంటూ, పూజా కార్యక్రమాల్లో పాల్గొనగలరని ఎంపీ కోరారు.



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, 13,మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర వాతావరణ సూచనల ప్రకారం జిల్లాలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున వర్షాలు కురుస్తున్నందున క్షేత్రస్థాయిలో సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. తహసిల్దార్లు అన్ని విభాగాలు పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ మెడికల్ తదితర డిపార్ట్మెంట్లు సమన్వయంతో ఉండాలని సూచించారు.అవసరం ఉన్నచోట ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రజలకు సూచనలు సలహాలు జారీ చేయాలని, తమ పరిధిలో లో లెవెల్ వంతెన, చెరువులు , కాలువల వద్ద పరిస్థితిని గమనించాలని సూచించారు. అధికారులందరూ ప్రధాన కార్యాస్థానంలోనే ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనిస్తూ నివేదికలు సమర్పించాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి అయినా సిద్ధంగా ఉండాలని, సూచించారు.

## జిల్లా క్రీడల అధికారి అశోక్ కు అభినందన



హనుమకొండ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు హాజరుకానున్న హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి శనివారం అభినందించారు. హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివై ఎస్ఓ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్ పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో హనుమకొండకు పేరు తీసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లకు చివరి అవకాశం



తొర్రూరు డివిజన్ సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్లకు అర్హులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15,16 తేదీలలో విద్యార్థులు తమ ధ్రువీకరణ ఒరిజినల్ తో పాటు జిరాక్స్ ప్రతులతో కళాశాలలో సంప్రదించాలన్నారు. స్పాట్ అడ్మిషన్లకు స్థానిక, స్థానికేతర విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

# లోకల్ హాస్టల్ లపై ప్రభుత్వం చిన్న చూపు




### అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న చదువులు

### సోప్ బిల్, కనీస వసతులు లేని వైనం

ములుగు టౌన్, సెప్టెంబర్ 13, (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ రాష్ట్రంలో లోకల్ హాస్టల్స్ పై ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు హాస్టల్స్ లో నెలకొన్న సమస్యలపై రివ్యూ నిర్వహించడం లేదు. దీంతో సంక్షేమ హాస్టల్స్ లో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయి. ఏదో మొక్కు బడిగా యదావిధిగా హాస్టల్స్ నిర్వహణ ప్రభుత్వం కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. హాస్టల్స్ లో సరైన బెడ్లు, కనీస వసతులు లేవని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ప్రతి నెలా ఇచ్చే సోప్ బిల్ కూడా సరిగా ఇవ్వడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఒక పక్క ప్రభుత్వ విద్యా సంస్థల్లో, హాస్టల్స్ లో ఇప్పటికే మెరిట్ తగ్గి ప్రభుత్వ విద్యా సంస్థలు మూత పడుతుంటే అటు ప్రభుత్వం కానీ ఇటు అధికారులు కానీ చొరవ చూపడం లేదని అవగతం అవుతుంది.

#### జిల్లాలో ఎక్కడ ఇవ్వలే ఇక్కడ ఎలా ఇస్తారు

వార్డెన్ నాగరాజు దురుసు ప్రవర్తన ఆగస్టు 21వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలోని 'ఎస్టీ హాస్టల్ లో కనీస వసతులు నిల్ ' అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. విద్యార్థులు పడుకోవడానికి సరిగా బెడ్లు లేవని వార్తా కథనం ప్రచురితం అయ్యింది. ఈ విషయమై వార్డెన్ నాగరాజును విద్యార్థులకు బెడ్ లు అందించారా అని వివరణ కోరగా ఎక్కడ రాంది ఇక్కడికి ఎలా వస్తాయి అని వార్డెన్ నాగరాజు దురుసు సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ విధానాలు అలా ఉంటే అధికారులు, సిబ్బంది సమాధానం పరిస్థితి ఈ విధంగా ఉంది. ఏదేమైనా ప్రభుత్వ చర్యలతో సంక్షేమ హాస్టల్స్ కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు.

# యువత చెస్ వంటి ఆటల వైపు చూపితే వారి భవిష్యత్తు దృఢంగా ఉంటుంది

### చెస్ ఆడిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

హనుమకొండ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ 61వ డివిజన్ ప్రశాంత్ నగర్లో శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు కె.ఆర్. నాగరాజు లు చెస్ బోర్డు ముందు కూర్చొని ప్రత్యక్షంగా చెస్ ఆడారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన ప్రశాంత్ నగర్ చెస్ క్లబ్ ను ఎమ్మెల్యే లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. యువతలో ప్రాచీన మేధస్సు క్రీడ అయిన చెస్ పట్ల ఆసక్తి పెంచేందుకు, వారిలో వ్యూహాత్మక ఆలోచన శక్తిని అభివృద్ధి చేసేందుకు ఈ క్లబ్ గొప్ప వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చెస్ అనేది ఒక మేధో క్రీడ. దీనివల్ల మనం నిర్ణయాలను ఎలా తీసుకోవాలో, ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించాలో నేర్చుకోవచ్చు అని అన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, యువత చెస్ వంటి ఆటలవైపు మొగ్గు చూపితే వారి భవిష్యత్తు దృఢంగా నిర్మాణమవుతుంది అని అభిప్రాయపడ్డారు.



కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,స్థానిక నాయకులు రమాకాంత్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు రమేష్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, చెస్ అభిమానుల తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న క్రమంలో ఆకర్షితులై బిఆర్ఎస్, బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన నేతలు**

**14వ డివిజన్ నుంచి బీజేపీ బిఆర్ఎస్ పార్టీల నుంచి సుమారు 30 మందికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాగరాజు**





హనుమకొండ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ సమక్షంలో శనివారం 30 బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కార్యకర్తలకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే నాగరాజు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న తరుణం అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు ఖాయం అన్నారు.14వ డివిజన్ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా దశల వారీగా ప్రతి కాలనీలకు అభివృద్ధి ముందుకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఎస్సార్ నగర్ చిన్న వర్షానికి ముంపుకి గురి అవుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల భాగంగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మేయర్, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలన్నీ తెలుసుకొని డిపిఆర్ తయారు చేయించి సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి త్వరితి గతన పనులు పూర్తి చేపిస్తానని పేర్కొన్నారు. డివిజన్ లోని ఇల్లు లేని నిరుపేద ప్రజలకు ప్రభుత్వ భూమిని గుర్తించి వారికోసం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టి వారికి ఇల్లులు పంపిణీ చేసేందుకు కృషి చేస్తానన్నారు. డివిజన్ లో చాలా వరకు పేద ప్రజలు ఉన్నారు ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రధమ చికిత్స కోసం బస్తీ దవాఖాన కోసం స్థలం గుర్తించి త్వరలోనే నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ ఫేస్-1 లో స్మశాన వాటిక కోసం స్థలం త్వరలోనే మంజూరు చేస్తానన్నారు. బీజేపీ బిఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ చేరిన వారు బిజెపి జిల్లా నాయకులు, వాల్మీకి జిల్లా సంఘం అధ్యక్షుడు పెనుకుల సాంబయ్య, పెనుకుల ఐలయ్య, రమేష్ రామచందర్, మధురనగర్ అధ్యక్షుడు గూడూరు ఎల్లయ్య, సచిన్, హరినాథ్, ఈశ్వర్, రాజు సాయిగణేష్ కాలనీ అధ్యక్షుడు బూసా రమేష్, కాలనీ టీఆర్ఎస్ అధ్యక్షుడు వేణుగోపాల్, వెంకటయ్య, మైపాల్ రెడ్డి, గోపినాథ్, సురేందర్, రాజు, నరేష్ తదితరులు పార్టీ లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడుప మహేష్, చిలువేరు శ్రీనివాస్, సౌరం చిన్నయ్య, ప్రభాకర్, గూడూరు ఎల్లయ్య, సౌరం మాణిక్య, అభికేశం, రాజు, నిరంజన్ దాసు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ఏజెన్సీ గ్రామాలలో కొత్త రోడ్లు నిర్మించాలి

### సిపిఐ నాయకులు మంకిడి కృష్ణయ్య



ములుగు రూరల్, సెప్టెంబర్ 13 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు ఏజెన్సీలో కొత్తరోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగు పర్చాలని సిపిఐ ములుగు మండల ఏజెన్సీ జోన్ కార్యదర్శి మంకిడి కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలు గ్రామాలకు ఇంటర్నల్ రోడ్లను ఏర్పాటు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు మండల ప్రతినిధి బృందం మంకిడి కృష్ణయ్య నాయకత్వంలో శనివారం రోడ్లను పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా మంకిడి కృష్ణయ్య మాట్లాడుతూ ములుగు మండల ఏజెన్సీ గ్రామాలు, ఆదివాసీలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం నూతన రోడ్లను నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరుచాలని డిమాండ్ చేసినారు. మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన జగ్గన్నగూడెం నుండి ఊటాయి, రాంపూర్ వరకు సుమారు పదిహేను కిలోమీటర్ల కొత్త రోడ్లు నిర్మించాలని, అదే విధంగా కొత్తగూడెం మండలం పంచోత్కులపల్లి నుండి ములుగు మండలం ఖన్నాయిగూడెం వరకు నాలుగు కిలోమీటర్లు, కన్నాయిగూడెం గ్రామం నుండి లక్నవరం కట్ట వరకు నాలుగు కిలోమీటర్లు కొత్త రోడ్డు నిర్మించి ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకలకు సౌకర్యాలను మెరుగు పర్చాలని డిమాండ్ చేశారు. ములుగు మండలం కొత్తూరు, యాపల గడ్డ నుండి పొట్లాపూర్ గ్రామం వరకు ఐదు కిలోమీటర్ల నూతన రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ములుగు మండలంలోని పొట్లాపూర్ గ్రామం నుండి నల్లబెల్లి మండలం కొండాపూర్, కోనాపూర్ గ్రామాల వరకు సుమారు 15 కిలోమీటర్లు కొత్త నిర్మించాలని డిమాండ్ చేసినారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి స్పందించి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు నూతన రోడ్ల కొరకు ప్రయత్నం చేసి గిరిజన, ఆదివాసులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు దబ్బకట్ల నరసయ్య, కల్తీ తిరుపతి, సంపత్, గొంది సాంబయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి ని జయప్రదం చేయండి

కమలాపూర్ సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 వ తేదీన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్వో కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ తెలిపారు. శనివారం కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల ఉపాధ్యక్షులు ఇసంపల్లి శంకర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలపై పోరాటానికి సిద్ధమయ్యారని ఆయన అడుగులో అడుగు అయి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు ఉద్యమిద్దామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగులకు పెన్షన్ 6000 వేలకు పెంచి ఇస్తున్నారని కానీ తెలంగాణ లో మాత్రం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. 2023 ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000 పెన్షన్, చేయూత పెన్షన్ దారులకు 4000 వేలకు పంచి ఇస్తామని బహిరంగంగానే హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఓటు పొందడం కోసం ఈ నెల ఓటు వేయండి వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని ప్రగల్బాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి పదవి చేపట్టి 20 నెలలు దాటిన ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఇచ్చే పెన్షన్ కూడా సమయానికి ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. వికలాంగుల పక్షాన నిలబడాల్సిన ప్రతిపక్ష నాయకులు కూడా హామీలపై ప్రభుత్వం ను నిలదీయడం లేదని అన్నారు. ప్రభుత్వానికి ప్రతిపక్షమే లేదని మందకృష్ణ మాదిగ నే ప్రతిపక్షమని పేర్కొన్నారు. 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మందకృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అందులో కమలాపూర్ మండలంలోని పెన్షన్ దారులు నడుం కట్టలన్నారు. ఈ నెల 15 తేదిన తలపెట్టిన ఎమ్మార్వో కార్యాలయం ముందు మహా ధర్నా ను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెన్షన్ దారులు పాల్గొన్నారు.

### వీరబాబు కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు

# ఆర్థిక చేయుత



గోవిందరావుపేట, సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని పసర గ్రామానికి చెందిన కొప్పు నాతి వీరబాబు కుమారుడు లారీ ప్రమాదంలో, విషయం తెలియడంతో తల్లి కొద్ది మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నేతలు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు కు తెలుపగా వారి సూచన మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరబాబు కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పోరిక గోవింద నాయక్, లాకావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, తాటికొండ శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఆలూరు శ్రీనివాసరావు, లావుడియా రామ్ చందర్ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి బాబర్, సీనియర్ నాయకులు బూర సురేందర్ గౌడ్, దిడ్డి మోహన్ రావు, ధరావత్ పున్నం, ఊటుకూరి వెంకటరామయ్య, పసుల భద్రయ్య, చుంచు యాకోబు, బొల్లా రాజాలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన మంత్రి కొండా సురేఖ ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని రంగురంగుల బ్రోచర్లలో వీడియోలో చూపెట్టారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని క్షేత్రస్థాయిలో చేసి చూపెడుతుందని తెలిపారు. ప్రతిపక్షాలు వాళ్ల రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ల కళ్ళకు కనిపించడం లేదని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అని



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్యలు ఉన్న ప్రజలు నిరభ్యంతరంగా తనను సంప్రదించ వచ్చునని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్



హనుమకొండ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శనివారం సాయంకాలం తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన జస్టిస్ శ్రీ లక్ష్మణ్ కు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న , కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి, రామేశ్వర్ రావు, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ కె. లక్ష్మణ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి వెంట హనుమకొండ జిల్లా న్యాయమూర్తి పట్టాభిరామారావు, వరంగల్ జిల్లా న్యాయమూర్తి నిర్మల గీతాంబ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ చేయాలి

**యూరియా పంపిణీ పై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు**

**యూరియా పంపిణీ, మండల స్థాయిలో కోఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులతో సమీక్షా సమావేశం**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13,మేజర్ న్యూస్ (సూర్య): ముందస్తు ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.శనివారం మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు,ఎంపీడీవోలు,వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా సరఫరా పై జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయుటకు ఇప్పటికే వేసుకున్న ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి రైతు వేదికలు, ప్రాథమిక సహకార సొసైటీలు, తదితర కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో కచ్చితంగా ఉండాలని, రైతులకు వస్తున్న స్టాక్ వివరాలను తెలియపరచి వారిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలను సేకరించి వారికి యూరియాలు సరఫరా చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, టెంట్స్, చైర్స్ , సదుపాయాలు కల్పించాలని, క్షేత్రస్థాయిలో రైతులకు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, యూరియా పంపిణీ విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.సోషల్ మీడియా,వివిధ సామాజిక మాధ్యమాలలో యూరియా రాదేమో అని, కొన్నిచోట్ల అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని,అలాంటి అసత్య ప్రచారాలను మండల స్థాయి లలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఇప్పటికే (18) మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, సహకార, సంఘాల ద్వారా సరఫరా



చేయడం జరుగుతుందనీ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.మండల స్థాయి యూరియా పంపిణీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించి పక్కాగా యూరియా పంపిణీ చేయాలన్నారు.ప్రస్తుతం ఉన్న కొనుగోలు కేంద్రాలతో పాటు అదనపు కొనుగోలు కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రద్దీ ఎక్కువగా ఉన్నచోట అదనపు క్యూ లైన్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని,పోలీస్ సిబ్బంది ద్వారా రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని,జిల్లాకు రావాల్సిన యూరియా కోట తోపాటు అదనపు యూరియా కోసం రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారుల ద్వారా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యూరియా సరఫరా అయ్యే వాహనాల యొక్క వివరాలను పక్కాగా సమాచారం తెలుసుకొని నిత్యం గమనిస్తూ ఉండాలని అన్నారు.రెవెన్యూ డివిజనల్ అధికారులు నిత్యం కేంద్రాలను తనిఖీ చేస్తూ నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ,సహకార అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, గణేష్, కృష్ణవేణి,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు అజ్మీరా శ్రీనివాసరావు, విజయ్ చంద్ర, శ్రీనివాస్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలి



### నూతన గనులు రాకుంటే సింగరేణి మనుగడకు ప్రమాదం

### లాభాల వాట 35 శాతం ఇవ్వాలి

### సమస్యలు పరిష్కరించకుంటేనే స్ట్రక్చర్ కమిటీ సమావేశం బహిష్కరించాం

### ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్:కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని సింగరేణిలో నూతన గనులు రాకుంటే సింగరేణి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. ఇంతకుముందు జరిగిన స్ట్రక్చర్ మీటింగ్ లో జరిగిన ఒప్పందాలను పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, అందుకోసమే హైదరాబాదులో సీఎండి స్థాయిలో స్ట్రక్చర్ కమిటీ ని బహిష్కరించడం జరిగిందని తెలిపారు.గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డెరైక్టర్ పా, ఒకసారి సంస్థ సి.ఎం.డితో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుందని అన్నారు. సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తుందన్నారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు.మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. ఎప్పటిలాగే యధావిధంగా మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు.వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పేరక్స్ విషయంలో లాభాల వాటా కు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని కోల్ ఇండియా మాదిరి పెరక్స్ మీద రిటరన్స్ యజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు.ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ ఫర్ పాలసీ నీ తెచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు.ఈ పీ ఆపరేటర్ ల విషయంలో ఒప్పుకున్న ప్రమోషన్ పాలసీ మీద కూడా ఇంతవరకు సర్క్యులర్ లు ఇవ్వలేదన్నారు.డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని అన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి మానుకొని స్ట్రక్చర్ మీటింగ్ లో అంగీకరించిన హామీలకు సర్కులర్ జారీ చేసి సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేయడానికైనా వెనుకాడేది లేదని రాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, ప్రైవేట్ కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, నాయకులు దేవా, గణేష్, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా సరఫరాలో ప్రతిపక్షాల అసత్య ప్రచారం

### వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య

వర్ధన్నపేట సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : యూరియా కొరత ఉందని రైతులను భయందోళనకు గురి రోడ్డు ఎక్కెవిధంగా ప్రతిపక్షా పార్టీలు ప్రోత్సహిస్తున్నాయని వర్ధన్నపేట వ్యవసాయ కమిటి చైర్మన్ నరకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పోషల వెంకన్నలు అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఎనాడు యూరియ్యా కొరత లేనట్లు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హాయం లోనే కొరత ఏర్పాడుతున్నట్లు అసత్య ప్రచారం చేస్తున్నాకని మండిపడ్డారు. ప్రతి రోజు లారీల కొలది యూరియాను తీసుకువచ్చి రైతులకు అందిస్తున్నామని తెలి పారు. గత వారంలో ఉన్న కొరత ఈ వారంలో లేదని రైతులకు ఎప్పటికప్పుడు యూరియాను అదునుకు అందించి అదుకుంటున్నామని ప్రతి పక్షా పార్టీలే అనవసర రాద్ధాంతం చేస్తు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయని అన్నారు. ప్రతిపక్షా పార్టీలు ఇకనైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లావేల రైతులకు అందుబాటులో ఉంటు రైతులను అండగా నిలుస్తుందని వారు భరోసా కల్పించారు.

## మద్యం మత్తులో మహిళా మృతి

కన్నాయిగూడెం, సెప్టెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య ): మద్యం మత్తులో పురుగుల మందు త్రాగి మహిళా మృతి చెందిన సంఘటన సర్వాయి గ్రామపంచాయతీ పరిధిలోని మల్కపల్లి గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మల్కపల్లి గ్రామానికి చెందిన సోడి కోసమ్మ (40)మద్యం మత్తులో క్షణికావేషంలో పురుగుల మందు త్రాగడంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 'సేవాపక్షం' పేరుతో

### 15రోజుల పాటు వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు

### నిర్వహించనున్న బిజెపి నాయకులు కార్యకర్తలు

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల రామ్ రెడ్డి

పరకాల, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని బిజెపి హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల రామ్ రెడ్డి అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి పరకాల పట్టణ శాఖ కార్యాలయంలో సేవ పక్వాడ పరకాల కన్వీనర్ కుక్కల విజయ్ కుమార్ అధ్యక్షతన సేవా పాక్వాడ మండల స్థాయి కార్యాశాల నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల రామ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా గురుజాల శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 'సేవాపక్షం'లో భాగంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమంలో నిమగ్నం కావాలన్నారు. తద్వార ప్రజల వద్దకు చేరుకొని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికలకు సమాయత్తం కావాలని కార్యకర్తలకు దశనిర్దేశం చేశారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవునూరు మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. పి. జయంత్ లాల్, సేవ పక్వాడ పరకాల కోకన్వీనర్ ఆకుల రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, నాయకులు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, మార్త రాజభద్రయ్య, మార్త బిక్షపతి, దార్న నారాయణ దాసు, వెనిశెట్టి శారద, ఆకుల రాంబాబు, ముత్యాల దేవేందర్, మరాఠీ నర్సింగరావు, దామా సతీష్, వెనిశెట్టి రాజేష్, సారంగ నరేష్, తడక విక్రం, పైండ్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల చదువుతోపాటు క్రీడలపై మక్కువ చూపేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**

**రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గ్రామీణ క్రీడల అభివృద్ధికి నిధులు కేటాయించాలి**

**గత పది సంవత్సరాలలో క్రీడలకు గత ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించలేదు**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో 250 కోట్ల నిధులు క్రీడల కోసం మంజూరు**

**దాతల అండదండలతోనే గ్రామీణ క్రీడల నిర్వహణ**




జఫర్ గడ్, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: పిల్లలు ఆరోగ్యంగా దృఢంగా మానసిక ఉల్లాసంతో ఉండాలంటే చదువుతోపాటు తల్లిదండ్రులు వారి పిల్లల క్రీడల పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కూనూరు గ్రామంలో బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ అయోధ్య ఆధ్వర్యంలో 44 రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఇంటెల్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాదిపాక అయోధ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ క్రీడల నిర్వహణ దాతల సహాయ సహకాలతోనే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వాలు క్రీడల అభివృద్ధికి ఎలాంటి నిధులు మంజూరు చేసేవి కావాలి గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడల అభివృద్ధికి ఒక పైసా కేటాయించలేదని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే క్రీడల అభివృద్ధికి 250 కోట్ల నిధులు కేటాయించాలని అదేవిధంగా మూడు స్పోరట్స్ స్కూల్స్ మంజూరు చేశారని క్రీడాకారునిగా రేవంత్ రెడ్డి క్రీడలకు నిధులు కేటాయించారని అన్నారు. రాష్ట్రంలోనే క్రీడలకు నిధులు కేటాయి ంచిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎవరు ఊహించని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు.క్రీడాకారులను ప్రోత్సహిం చడమే కాక బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి క్రీడాభివృద్ధికి పాటుపడు తున్నారని అన్నారు.ఇక్కడి క్రీడాకారులకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చా రని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని,క్రీడా రంగంలో తెలంగాణను అగ్రభాగాన నేలపాలని అన్నారు.చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యం మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ విద్యార్థిని విద్యార్థులు క్రీడలు కూడా ముఖ్యమేనని విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో ఆడడం కూడా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడాకారులను ప్రోత్సహించాలని తెలియజేశారు.ప్రతి క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. తల్లితండ్రులు కూడా చదువుతోపాటు తమ పిల్లల్ని క్రీడల్లో ప్రోత్సహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే విద్యాల భవిష్యత్తు ఉంటుందని అన్నారు అంతేకాకుండా క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఎంత ఉపయోగపడుతుందన్నారు నేను చదువుకున్న చిన్నప్పటి స్కూల్లో స్టేట్ లెవెల్ క్రీడలు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ రమణ, వెంకటరెడ్డి, రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఫర్విజ్ పిడి సాయికుమార్, ప్యాక్స్ చైర్మన్ కర్ణాకర్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, అసోసియేషన్ సభ్యులు నెల్లుట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో పేరెంట్స్ మీటింగ్

**జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి నరసింహస్వామి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13,మేజర్ న్యూస్(సూర్య ): సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో పేరెంట్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించినట్లుజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి నరసింహ స్వామి తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా లోని మొత్తం (24) వసతి గృహాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని వసతి గృహాలలో తల్లిదండ్రులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని వారి విలువైన సలహాలు సూచనలు ఇచ్చారు. సూచనలు సలహాలు తూచా తప్పకుండా పాటించి భవిష్యత్తులో అన్ని వసతి గృహాలు సజావుగా నడపడానికి ఎంతో తోడ్పడు తున్నవి వసతి గృహాలలో వసతి గృహ అధికారులు సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. ఇట్టి పేరెంట్స్ కమిటీ సమావేశాలు జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి ఎం.నరసింహస్వామి, ఎస్సీ బాయ్స్ హాస్టల్ బలపాల, బాలికల హాస్టల్ కురవి , మరిపెడలలో స్వయంగా పాల్గొని విజయవంతముగా చేశారు.







# జీవో నెంబర్ 106 ను సవరించాలి



**కూడా పరిధిలోని రైతులకు సాదాబైనామా వర్తింపచేయాలి**

**రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఉచితంగా క్రమబద్ధీకరించాలి**

**గతంలో దరఖాస్తు చేసుకోని రైతులకు అవకాశం కల్పించాలి**

**అసైన్డ్ భూములకు పట్టాలు జారీ చేయాలి**

**ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్**

**రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరిక**

కమలాపూర్ సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : సాదా బైనామాలను క్రమబద్ధీకరించేం దుకు ప్రభుత్వం తీసుకువచ్చిన 106 జీవోను సవరించి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా)తో పాటు హెచ్ఎండిఏ,మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాల రైతుల సాదా బైనామాల రెగ్యులరేషన్ కు అవకాశం కల్పించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని గూనిపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాదా బైనామాలు,అన్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల ద్వారా కొనుగోలు చేసిన పేదలతో పాటు చిన్న,సన్న కారు రైతులకు చెందిన భూములను క్రమబద్ధీకరించడానికి భూభారతి చట్టాన్ని అనుసరించి ప్రభుత్వం 106 జీవోను తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.కానీ ఈ జీవోలో రకరకాల నిబంధనలు పొందపరిచి అర్హులైన రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ప్రభుత్వం తీసుకు వచ్చిన 106 జీవోను సవరించి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా పూర్తి ఉచితంగా పేదల భూములను క్రమబద్ధీకరించాలని,గతంలో దరఖాస్తు చేసుకోని రైతులకు కూడా అవకాశం కల్పించాలని, అసైన్డ్ రైతులకు కూడా సాదా బైనమా వర్తింపజేసి పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.అదే విధంగా ఎన్నో ఏండ్ల క్రింద భూములను అమ్మిన వారి నుండి లేదా వారి కుటుంబీకుల నుండి ఆపిడవిట్లు,కాన్సెంట్ తీసుకురావాలని జీవోలో పొందపరిచారని ప్రస్తుతం భూముల రేట్లు లక్షల్లో పెరిగినందున అమ్మినవారు సహకరించే పరిస్థితి లేదని కావున ఈ పద్ధతిని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రైతు సంఘాలు ప్రజా సంఘాలు దళిత సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మోరే ఐలయ్య,మోరే సారయ్య,ముత్యాల సామేలు, మిరపటి రవి,ముత్యాల తేజేశ్వర్,మిరపటి రవీందర్, ముత్యాల రాజేందర్,మోరే అంకుస్, హన్మకొండ సారయ్య,బొట్ల నాగరాజు, ముత్యాల శాంత,పెండెల కోమల,సోమిడి శైలజ,మిర్పటి కవిత, మోరే శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మంగళసూత్రం ఎత్తుకెళ్లిన దొంగ అరెస్టు రిమాండ్ కు తరలింపు



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్13,మేజర్ న్యూస్(సూర్య):మహిళ మెడలోంచి బంగారు మంగళ సూత్రం లాక్కెళ్లిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు. స్టేషన్ ఘనపూర్ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో సీఐ వేణు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జఫర్గడ్ మండలం కూనూరు గ్రామానికి చెందిన కుక్కల రాంబాబు(35 ) అనే వివహితుడు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ ఉండేవా డు. అతడు గత సంవత్సరం నుండి మొబైల్ ఫోన్ లో ఆన్ లైన్ లో బెట్టిం గులతోపాటు చెడు అలవాట్లకు బానిసై డబ్బులు పోగొట్టుకున్నాడు.ఈ నేపథ్యంలో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. అదే క్రమంలో పిబ్రవరిలో స్టేషన్ ఘనపూర్ లో ఒక వ్యక్తి బైక్ డిక్కిలో 70,000 రూపాయలు పెట్టుకుని కిరాణం షాపులోకి వెళ్లి వచ్చేసరికి ఆ డబ్బులను దొంగిలించాడు.ఆ కేసులో అతను వారం రోజులు జైలుకు వెళ్ళడం జరిగింది. జైలు నుండి వచ్చిన అనంతరం తిరిగి ఈ నెల 4 న సముద్రాల గ్రామానికి చెందిన ఇద్దరు బార్య భర్తలు టివిఎస్ ఎక్సెల్ వాహనంపై యూరియా బస్తా తీసుకొని స్టేషన్ ఘనపూర్ నుండి సముద్రాలకు వెళ్తున్న క్రమంలో విశ్వనాదపురం గ్రామ సమీపాన సదరు వ్యక్తి తన బైక్ పై వెళ్లి టివిఎస్ ఎక్సెల్ బండిపై వెనకాల కూర్చున్న మహిళ మెడలోని సుమారు 120,000 విలువగల మూడున్నర తులాల బంగారు పుస్తెల త్రాడును దొంగిలించాడు.బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ మేరకు ఎస్సై మనీషా తన సిబ్బందితో శుక్రవారం సాయంత్రం స్థానిక శివాజీ సెంటర్ వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా అనుమానస్పదంగా గ్లామర్ బైక్ పై ఒక వ్యక్తి రాగా అతన్ని ఆపి విచారించగా తను కుక్కల రాంబాబని మహిళ మెడలోంచి బంగారు మంగళసూత్రాన్ని దొంగిలించింది తానేనని నేరాన్ని ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్సై వెంటనే నిందితున్ని అదుపులోకి తీసుకుని బైక్ ను మంగళసూత్రాన్నిస్వాధీన పర్చుకోవడం జరిగిందన్నారు. శనివారం నిందితున్ని రిమాండుకు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.తక్కువ సమయంలోదొంగను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై మనిషాను,కానిస్టేబుల్ జమాలుద్దీన్ సీఐ ఆంభినందించారు. బంగారు మంగ ళసూత్రాన్ని తనకు అప్పగించిన సీఐ,ఎస్సై,కానిస్టేబుల్ కు బాధితురాలు కత్తుల రాజమ్మ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో ఎస్సై వినయ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ యాకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

**ఫీజు బకాయిల విడుదలపై ప్రభుత్వం నిర్లక్ష్యం ఎందుకు?**

**రాష్ట్ర సర్కారు పెండింగ్ ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా?**

**కళాశాలలు బంద్ చేస్తున్న ప్రభుత్వ మౌనం సరికాదు**

**ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్**



హనుమకొండ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: తెలం గాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభు త్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని ఏఐ ఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ తెలిపారు. శనివారం నాడు ఎన్ ఎ స్టాలిన్ ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 8550 వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, సర్కారు ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రైవేట్ కళాశా లల యాజమాన్యాలు కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదు వులకు తరచూ ఆటంకాలు కలుగుతున్న ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గు చేటని, కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియాంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తూ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపో వడం సీఎం నిర్లక్ష్యానికి నిదర్శనమని, గత మూడు విద్యా సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు రూ. 8550 వేల కోట్లు పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయని, ఫీజు బకాయిలు విడుదల లేక విద్యార్థులతో పాటు బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు, సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఫీజు బకాయిల విడుదల పై మాట తప్పారని, గతంలో డిగ్రీ కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సెమిస్టర్ పరీక్షలు బహిష్కరించడం వల్ల విద్యార్థులకు సకాలంలో పరీక్షలు జరగలేదని ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్తే కళాశాలల వారు పరీక్షలు నిర్వహించారని, కానీ ఇప్పటి వరకు ఫీజు బకాయిలు విడుదల లేక డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు డబ్బులు కట్టి మరి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని, కొంత మంది విద్యార్థులు డబ్బులు కట్టలేక వారి చదువులను మధ్యలోనే ఆపేశారని, ఇప్పుడు ఇంజనీరింగ్ కళాశాలలు సైతం సెప్టెంబర్ 15 నుండి ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు కళాశాలలు నిరవధిక బంద్ చేస్తామని ప్రకటించాయని, ఇప్పుడిప్పుడే ఇంజనీరింగ్ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అయ్యాయని ఇంజినీరింగ్ కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వారు అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న మరియు టోకెన్లు మంజూరు అయిన ఫీజు బకాయిలను విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం పై భారం తగ్గుతుందని, వెంటనే ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు.

# బీసీలంతా రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలి



### స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి
### వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావాలి
### ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగరవి యాదవ్
### జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్: బీసీలంతా ఏకమై రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ విజ్ఞప్తి చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆదేశాలతో గట్ల రాజన్న అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కోటి సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగ రవి యాదవ్ మాట్లాడుతూ భారత దేశంలోనే బీసీలు అత్యధిక జనాభా కలిగి ఉన్నారని ఈ తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలను ప్రభుత్వాలు 42 శాతానికి కుదించినా బీసీలంతా ఒప్పుకొని 42 శాతం రిజర్వేషన్లు అమలుపరచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చే దిశగా బీసీ రాజ్యాధికార సమితి అలుపెరుగని పోరాటం చేస్తుందని తెలిపారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు పరచాలని ముక్తకంఠంతో నినదించామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయపార్టీలకు అతీతంగా బీసీలంతా నిలబడి అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని బీసీలు రాజకీయ పదవులు అనుభవించాలని విద్య ఉద్యోగ అవకాశాలను బీసీలకి దక్కే విధంగా బీసీలంతా ముక్తకంఠంతో ముందుకు సాగాలని ప్రతిబిసి బిడ్డకు ఉద్యమ స్ఫూర్తిని నింపాలని రాబోయే శాసనసభ ఎన్నికల్లో బిసి ముఖ్యమంత్రి అయ్యేంతవరకు పోరాటం ఆగేది లేదని ఆయన అన్నారు.రాష్ట్రంలో కేంద్రంలో బీసీలకు వ్యతిరేకంగా ఏ రాజకీయ పార్టీ ఉన్నా వాటి మనుగడ కొనసాగదని రవి యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి జిల్లా నాయకులు జోగు బుచ్చన్న అక్క పెళ్లి సదానందం వేణుగోపాల్ యాదవ్ మేకల రజిత యాదవ్ కొక్కు అశోక్ ముదిరాజ్ లింగాల నాగరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



### తాహసిల్ కార్యాలయాల ముట్టడిని
## విజయవంతం చేయాలి

భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 15న నిర్వహించే తాసిల్దార్ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా ఇంఛార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ రాష్ట్ర నాయకులుఅంబాల చంద్రమౌళి మాదిగ లు శనివారం విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ విహెచ్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం నిర్వహించారు ఎంఆర్పిఎస్ భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు దోర్నాల భరత్ మాదిగ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ అంబాల చంద్రమౌళి మాదిగలు హాజరై మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2 వేల నుండి 4 వేల వరకు వికలాంగులకు 4 వేల నుండి 6 వేల వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాట వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిలదీయడానికి ఈనెల 15న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని మండలాల తాసిల్దార్ కార్యాలయాల ముట్టడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మాదిగనోముల శ్రీనివాస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేంద్ర మాదిగ దూడపాక శ్రీనివాస్ మాదిగ టౌన్ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ మిరపటి అశోక్ మాదిగ రేణిగుంట్ల రవి మాదిగ మంద తిరుపతి మాదిగ ఎర్ర భద్రయ్య మాదిగ చంటి మాదిగ నూనెపాకుల కుమార్ మాదిగ మంద కిరణ్ మాదిగ మంచినీళ్ల వైకుంఠం మాదిగ బోడికల శ్రీకాంత్ మాదిగ ఒంటెరి రాజేష్ మాదిగ కుమ్మరి అనిల్ మాదిగ బోడికల సమ్మయ్య మాదిగ సునీల్ మాదిగ మంగళ రవి పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య ): శుక్రవారం రాత్రి కన్నాయిగూడెం మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా కన్నాయిగూడెం మండల కేంద్రం నుండి భూపతిపూర్ గ్రామానికి వెళ్లే రహదారిపై కల్వర్ట్ వద్ద రోడ్డు తెగి పోవడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది.. శనివారం ఉదయం గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి జాడి రాంబాబు స్పందించి తక్షణమే రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని స్థానిక తహసీల్దార్ కు సమస్యను చరవాణి ద్వారా తెలపడంతో స్పందించిన తహసీల్దార్ సర్వర్ తమ సిబ్బంది పంపి రోడ్డుకు మరమ్మత్తులు పూర్తి చేపించారు.. తమ సమస్యకు స్పందించిన మంత్రి సీతక్కకు మరియు రెవిన్యూ అధికారులకు, కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ములుగు మార్కెట్ కమిటి డైరెక్టర్ చేర్ప పగిడయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆలం జంపయ్య, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్,మాజీ సర్పంచ్ చిరంజీవి,( ఎస్టీ )సెల్ మండల నాయకులు బాబు, నర్సింగరావు,సురేందర్,ఆలం రాంబాబు, భూపతిపూర్



గ్రామ పెద్దలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### - బిజెపి జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు

**బచ్చన్నపేట సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య)** బచ్చన్నపేట మండల కేంద్రంలోని స్థానిక దుర్గమ్మ దేవస్థానం వద్ద బచ్చన్నపేట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవ పక్షం కార్యక్రమానికి కార్యశాల సన్నహక సమావేశం



నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు హాజరై వారు మాట్లాడుతూ నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండల కేంద్రంలో, గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలి అని అన్నారు. అలాగే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం రోజున అలగే, నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని దాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అదేవిధంగా ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులకు వరి కి ఇస్తానన్న బోనస్ ఇవ్వలేదు, రుణమాఫీ అందరి రైతులకు కాలేదు, యూరియా లభించక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని మరియు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రెడ్డి అభ్యర్థి ని నిలబెట్టినవారు తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ ఏర్పాటు చేస్తానంటే నమ్ముతారా అని, ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని అన్నారు ఈ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, జలంధర్ మండల ఉపాధ్యక్షులు చక్రపాణి, రమేష్, బీజేవైఎం జిల్ల ఉపాధ్యక్షులు గణేష్, సినయర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, బేజాడి సిద్ధులు, మండల నాయకులు తిరుపతి, రాము, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాతి ఆత్మగౌరవ మహా ర్యాలీకి పిలుపు

### - బయ్యారం జేఏసీ



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 13.** లంబాడి జాతిపై కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాలు, కుట్రలను తిప్పికొట్టేందుకు జాతి ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా సెప్టెంబర్ 14న ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జాతి ఆత్మగౌరవ మహా ర్యాలీ నిర్వహించనున్నట్టు బయ్యారం లంబాడి జేఏసీ ప్రకటించింది. ఈ సందర్భంగా లంబాడి సోదరులు వేలాదిగా తరలివచ్చి జాతి గౌరవానికి బలమైన కట్టెర్ర వేయాలని పిలుపునిచ్చారు. జాతి చరిత్ర, సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యతని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు భూక్య బాబు నాయక్, అజ్మీరా రూప్లా నాయక్, మాలోతు బద్రు నాయక్, బానోతు రవీందర్ నాయక్, జరూప్లా శ్రీను నాయక్, అజ్మీర కోటేశ్వరరావు నాయక్, భూక్య రవి నాయక్, ఇస్లావత్ వీరన్న నాయక్, రవి నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బోర్ నుంచి ఉబికి వస్తున్న నీరు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, సెప్టెంబర్ 13.** బోర్ బావుల నుండి నీరు ప్రవాహించే వార్తలు అప్పుడప్పుడు వింటు ఉంటాం. శనివారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని లింగగిరి రెవిన్యూ పరిధి గ్రామంలోని, బయ్యారం చెరువు నుండి లింగగిరి గ్రామానికి వెళ్ళె రహదారిలో బయ్యారం పెద్ద చెరువు లోతట్టు సమీప ప్రాంతంలో బయ్యారం చెరువు నీరు నిండు కుండలా ఉండటంతో ఒక రైతు పొలంలో బోర్వెల్ నుండి నీరు ఉబికి బయటకు రైతు సాగు చేస్తున్న వరి పంటకు కాలువ ద్వారా నీరు పారుతూ ప్రవహిస్తుంది. ఈ విషయాన్ని రహదారి వెంట ప్రయాణిస్తున్న ప్రయాణికులు గమనించి ఒకింత ఆశ్చర్యానికి లోనవుతున్నారు. బోర్ నుండి నీరు ఉబికి వస్తున్న విషయాన్ని గమనిస్తూ గంగమ్మ తల్లి గళ గళ పారుతుందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బిజెపి సేవ పక్షం మండల కార్యశాల సేవ కార్యక్రమలు ఘనంగా నిర్వహించాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్

**లింగాలఘనపూర్ సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య) :** లింగాలఘనపురం మండల కేంద్రం కార్యకర్తల సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక దీప్తి పంక్షన్ హాల్లో సేవా పక్షం మండల కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షులు సౌడ రమేష్ హాజరై. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నరేంద్ర మోడీ గారి జన్మదినం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు జరిగే సేవ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామలలో సేవ కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ని మరింత బలోపేతం చేసి జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబెర్ లను



గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ సూచిచడం జరిగింది. ఈ కార్యక్రమనికి అతిథిలుగా జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, సేవా పక్షం ఇంచార్జి కాదుగాయ రమేష్, జిల్లా కార్యదర్శి సతీష్, బీజేవైఎం నాయకులు విజయ్, బాల్నే శ్రీనివాస్, రాంకోటి, రవిరాజా, మండలం ప్రధాన కార్యదర్శి కొమ్మరాజుల సందీప్, ఎదునూరు నాగరాజు, యూవ మోర్చా అధ్యక్షులు సందీప్, మధుసూదన్, కార్తీక్, మచ్చగిరి, విజయ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి బలోపేతమే మా లక్ష్యం

### - జిల్లా నాయకుడు వడ్లకొండ రవి

**పెద్దవంగర, సెప్టెంబర్ 13, (సూర్య న్యూస్)** భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే మనందరి లక్ష్యమని జిల్లా నాయకుడు వడ్లకొండ రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కట్టొజు భాస్కరాచారి ఆధ్వర్యంలో "సేవా పక్షం మండల కార్యశాల"కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా నాయకుడు వడ్లకొండ రవి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పక్షం రోజులపాటు మండల, బూత్ స్థాయి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్, మండల సేవా పక్షం కన్వీనర్ మెరుగు సందీప్, కో కన్వీనర్ ముద్దరబోయిన శ్రీకాంత్, నాయకులు తలారి సోమన్న, సుధాకర్, రంగు శీను, ప్రసాద్, బాలు, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి క్యాబినెట్ ప్రతిష్ఠాపనకు హాజరైన మాజీ ఎంపీ



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 13.** శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్వెస్టిచర్ కార్యక్రమానికి మాజీ ఎంపీ బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత ముఖ్యఅతిథిగా హాజరై స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్స్ లో విజయం సాధించిన విద్యార్థులకు బ్యాడ్జిలను అందించి పదవులతో ప్రమాణస్వీకారం చేయించారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ శనివారం తెలిపారు.ఈ కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థి నాయకులు క్రమశిక్షణతో ఉంటూ చదువుల్లో, ఆటల్లో బాగా రాణించాలన్నారు. అలాగే నాలుగు హౌస్ ల్లోని విద్యార్థులు స్నేహపూర్వకంగా ఆరోగ్యకరమైన పోటీతో పాఠశాల కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. తను కూడా ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజీలో చదివానని,పట్టణంలో నాణ్యమైన విద్యా అందిస్తున్నందుకు శ్రీ చైతన్య మేనేజ్మెంట్ కు అభినందనలు తెలియజేశారు.అలాగే ఎలక్షన్స్ లో విజయం సాధించిన హెడ్ బాయ్ దిలీప్ కుమార్,హెడ్ గర్ల్ నసీమా,స్పోర్ట్స్ కెప్టెన్ కార్తీక్ నాయక్,సిసిఏ కెప్టెన్ బిందుప్రియ,డిప్యూటీ హెడ్ బాయ్ శ్రీతన్,డిప్యూటీ హెడ్ గర్ల్ అక్షర, మొగల్స్ హౌస్ కెప్టెన్ హేమంత్,వైస్ కెప్టెన్ నిహారిక,సీజర్స్ కెప్టెన్ సాయి వర్షిత్,వైస్ కెప్టెన్ తులసి ప్రియ,కింగ్స్ కెప్టెన్ వర్షిత్ మౌర్య,వైస్ కెప్టెన్ సహస్ర చౌహాన్,పారోస్ కెప్టెన్ తనీష్,వైస్ కెప్టెన్ శ్రీకృతిలతో కవిత ప్రమాణస్వీకారం చేయించారు.విద్యార్థులతో పాటు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మదార్,డీన్ నరేష్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరి ఇన్చార్జిలు షహనాజ్,ప్రవల్లిక, ఏవో సుధాకర్,పిఈటిలు యాకయ్య ,రాకేష్ కుమారస్వామి పాల్గొన్నారు.




# ఆర్థిక సహాయం అందించిన డా.పగడాల





**ఆత్మకూరు సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య):** శనివారం ఆత్మకూరు మండలం చౌళ్ళపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంతో మరణించిన పూజారి కుమారస్వామి కుటుంబంను బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, ఆర్.టి.ఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రావణ్ కుమార్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు , మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి, రవ్వ శివప్రసాద్, బిజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు పూజారి రవి ,పిసాల సాంబయ్య కోశాధికారి జక్కుల మహేందర్ ,బూత్ అధ్యక్షులు యదా కుమార్, మోరే రాజేశ్వరరావు ,కొక్కరకొండ కుమారస్వామి ,నామాని ఐలయ్య ,ఆవుల శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఎన్నిక

## - అధ్యక్షుడిగా ఎన్నికైన మాడుగుల నరేందర్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య):** ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవాధ్యక్షులు మాడుగుల ఈశ్వరయ్య తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా మాడుగుల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా దాట్ల రాజు, కోశాధికారిగా బొల్లంపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షుడిగా బోయిని శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణం లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాలకు దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఇందులో కార్యవర్గ సభ్యులు ఎల్తూరి ప్రభాకర్, మాడుగుల రమేష్, బొల్లంపల్లి రమేష్, మాడుగుల అశోక్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల మంకయ్య, కొదురుపాక శ్రీనివాస్, గొర్రె సదానందం, మాడుగుల ధర్మేందర్, కొట్టే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతుల తీవ్ర ఇబ్బందులు

## -బీజేపీ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్13.** మండలంలో యూరియా కొరతతో రైతులు గోసపడుతున్నారని బీజేపీ పార్టీ మండల నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులు యూరియా కోసం బారులు తీరటం విడ్డూరంగా ఉందని, రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని విమర్శి ంచారు. రేవంత్ సర్కార్ పై రైతులు తీవ్రంగా అసంతృప్తితో ఉన్నారని,రాష్ట్రంలో ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీనీ ఆదరించాలని ప్రజల పక్షాన,సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా బీజేపీ సిద్ధంగా ఉందని అన్నారు.

# మండల వ్యాప్తంగా సేవాపక్షం కార్యక్రమాలను నిర్వహించాలి

## - బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్



**దేవరుప్పుల సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య):** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఈనెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు సేవాపక్షం కార్యక్రమాలను మండల వ్యాప్తంగా చేపట్టాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్ కోరారు. శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్ లో బీజేపీ మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ అధ్యక్షతన సేవాపక్షం మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పల్లె కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పక్షం రోజుల పాటు మండల బూత్ కార్యక్రమాలు నిర్వహించాలని, అక్టోబర్ 2వ తేదీన మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించాలని, అలాగే స్వచ్ఛభారత్, రక్తదాన శిబిరం, పేదలకు, దివ్యాంగులకు సహకరించడం వంటి సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ మండల సేవా పక్షం కన్వీనర్ నరసింహాచారి సీనియర్ నాయకులు కొత్త సత్తిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు పెద్దగోని రాజు కాసారపు సత్యనారాయణ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శులు పన్నీరు రాజు చిలుకాని శ్రీను ఉపాధ్యక్షులు గణేష్ ఇల్లందుల భాస్కర్ మూడ అన్వేష్ నాయక్ రామగిరి రమేష్ ఉప్పునూతల నాగరాజు కారుపోతుల సందీప్ గౌడ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి జాడ కనిపించని ఆత్మకూరు రాయకుంట చెరువు

**వర్షాకాలం అంతా వర్షాలు కురిసి బస్సులు వరదలలో చిక్కుకున్నాయి కానీ ఆత్మకూరు రాయకుంట చెరువు లో నీటి జాడలేదు**

**జిల్లాలోని చెరువులన్నీ వలుగు బారుచూ మత్తడులు పోస్తున్నాయి అయినా ఆత్మకూరులోని రాయకుంట చెరువులో నీటి జాడలేదు**

**పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకోగా దానికి శిస్తు లేదు మరమ్మతు లేదన్నారు.**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాయకుంట చెరువు మత్తడిని పునర్ నిర్మాణం చేసి చెరువులో నిండుగా మీరు ఉండేలా ఎత్తుగా కట్ట నిర్మాణం చేయాలి**

**రైతు బిడ్డ స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని రాయకుంట చెరువుకు మత్తడి నిర్మించి చెరువు నిండుగా నీరు ఉండేలా ఎత్తుగా చెరువు కట్ట నిర్మించాలి**

**ఆత్మకూరు సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య):** హనుమకొండ జిల్లా లోని ఆత్మకూరు మండల కేంద్రంలోని రాజా కుంట రాయకుంట చెరువు చూద్దామన్న నీటి జాడలేదు.ఆత్మకూరు రాయకుంట చెరువు మత్తడీ, కట్టా మరమ్మతు చేయాలని రైతులు ఆశిస్తున్నారు మత్తడి నిర్మించి చెరువు కట్ట నిర్మాణం పెంచినచో ఆత్మకూరులో వాడేసిన డ్రైనేజ్ వాటర్ తో సున ాయాసంగా చెరువు నిండుతుందని స్థానికులు తెలుపుతున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి మత్తడిని పునర్నిర్మించి చెరువు నిండుగా నీరు ఉండేలా కట్ట నిర్మాణం చేయాలని ఆశిస్తున్నారు. రైతు బిడ్డ స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని చెరువుకు మత్తడి నిర్మించి చెరువు నిండుగా సాగునీరు ఉండే లాగున కట్ట నిర్మించాలని స్థానికులు ఎదురుచూస్తున్నారు. చెరువులో నీరు లేనిచో 200 ఎకరాలు వరి పొలాలు ఎడారి గా మారుతున్నాయని బోరుణ విలపిస్తున్నారు.ఆత్మకూరు గ్రామ ప్రజలందరూ వాడేసిన డ్రైనేజీ వాటరు ను సాగునీరుగా మార్చి వరి పొలాలకు ప్రతినిత్యం అందించేదే రాయకుంట చెరువు అని రైతులు వివరిస్తున్నారు.ఈ చెరువులో మత్స్యకారులు మావులు పెట్టుచూ చాపలు పట్టేవారు చరిత్ర గురించి మాట్లాడుతున్నారు. రజక సోదర సోదరీలు చాకిరేవు కుండలు పాతుకొని ప్రతినిత్యం బట్టలు ఉతికేవారు గుర్తు చేసుకుంటున్నారు. రాయకుండా చెరువు వలన ఆత్మకూరు గ్రామ ప్రజలకు తమ దైనందిన జీవితంలో నిత్యం జీవాధారగా ఉన్నది ఇక ముందు కూడా అధికారుల చొరవతో రాయకుండా చేరువే ఆత్మకూరు గ్రామ ప్రజలకు జీవనాధారం గా ఉంటుందని ఆశిస్తున్నారు. గత 15 సంవత్సరాల వరదాక బొడ్డెమ్మలు బతుకమ్మలు వినాయకులు నిమజ్జనానికి పెట్టింది పేరు ఈ రాయకుంట చెరువు అని వాస్తవాలను గుర్తు చేసుకుంటున్నారు. గ్రామాభివృద్ధికి మూలాధారం అయిన చెరువులు ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయి. మత్తడి చెక్కిపోయి చెరువు కట్టలు బలహీనమవడం వల్ల నీటి నిల్వ గణనీయంగా తగ్గిపోతోంది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకున్న కొందరు చెరువు ప్రాంతాన్ని కబ్జాకు గురి చేస్తున్నారని మహిళా మణులు వాపోతున్నారు. చెరువులో నీరు నిలవకపోవడమే కాకుండా, చెరువు పరిధి ప్రైవేట్ ఆస్తుల్లా మారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కొందరు నిర్మాణాలు వేసే ప్రయత్నంలో ఉన్నారు. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలకు తీవ్ర నష్టం కలిగించగలదని మేధావులు తెలుపుతున్నారు కట్టల మరమ్మతులు మత్తడి పునరుద్ధరణ తక్షణమే చేపట్టినట్లయితే, చెరువు పూర్వ వైభవం పునరుద్ధరించబడుతుంది. అలాగే, చెరువు కబ్జాలకు తావు ఉండదని, ఎఫ్ టి ఎల్ పరిధినీ కాపాడాలని స్థానికులు తెలుపుతున్నారు. మత్తడి మరమ్మతు పనులు తక్షణమే చేపట్టాలని ఆశిస్తున్నారు. చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిని స్పష్టంగా గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని రైతులు ఎదురుచూస్తున్నారు. పాలకులు, అధికారులు దీనిపై చర్యలు తీసుకుని చెరువును రక్షించాలి అని ఆశిస్తున్నాము అంటున్నారు.



# కామ్రేడ్ నల్ల మల్లయ్య మరణం కార్మిక లోకానికి తీరని లోటు



**దేవరుప్పుల సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ నల్ల మల్లయ్య అనారోగ్యంతో మరణించగా శనివారం వారి పార్థివదేహం పై సిపిఎం జెండా కప్పి పూలమాలవేసి నివాళు లర్పించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ నల్ల యాదగిరి పోరాడితే పోయేదేమీ లేదన్న తెగింపుతో రైతుకూలీలు, పాలేరులు, వడ్రంగి కార్మికుల పోరాటాలు బలమైన ఆ రోజుల్లో ఉద్యమ పోరాటాలలో నల్ల మల్లయ్య కీలక పాత్ర పోషించారని వారి మరణం కార్మిక లోకానికి తీరనిలోటని సామాజిక ఉద్యమాలకు ఆయన చేసిన పోరాటం ఆదర్శమని అన్నారు. అనంతరం ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బిక్షపతి కాసర్ల యాదిరెడ్డి కాసర్ల మాధవరెడ్డి సింగారపు అయోధ్య చింతల యాదిరెడ్డి కాడబోయిన వెంకన్న నల్ల మల్లయ్య కుమారులు నల్ల నరేందర్ నల్ల భాస్కర్ నల్ల దయాకర్ వారి కూతురు పద్మ మేడ సుధాకర్ రాపాక రంగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ చెస్ పోటీలు



**జనగామ జిల్లా. సూర్య (ప్రతినిధి సెప్టెంబర్ 13):-** గుడాల భూమయ్య గారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించే గుడల ఫ్యామిలీ ఫౌండేషన్ వారి చెస్ ఛాంపియన్షిప్ స్కూల్ లెవెల్ పోటీలు అరబిందో హైస్కూల్ జనగాం స్కూల్లో జరిగాయి అండర్ 9 టు అండర్ 14 వరకు విద్యార్థులు పాల్గొన్నారు శ్రేయస్, అరుణ్, మనోజ్, అనీష్, లక్ష్మీ ప్రణతి ,శ్రీ సాహిత్య , ఫైనల్స్ కి అర్హత సాధించారు గెలుపొందిన విద్యార్థులని స్కూల్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి మరియు లక్ష్మణ్ కస్పా రెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు మరియు ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ చైర్మన్ గుడాల శ్రీను, మరియు కో చైర్మన్ వేణు మరియు శ్రీధర్ స్కూల్ యాజమాన్యం అభినందించారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కాసాల సంతోష్ కుమార్ పలువురు ప్రశంసించారు

# తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమాలకు స్ఫూర్తి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి




**దేవరుప్పుల సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పలు ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించే రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య అధ్యక్షతన మండలంలోని కామారెడ్డిగూడెం బస్టాప్ వద్ద ఉన్న కమ్యూనిస్టు నాయకుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు షేక్ బందగి స్థూపం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించి షేక్ బందగి స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం విసూనూరు దేశ్‌ముఖ్ గుండాలను, నిజాం రజాకార్లను ఎదురించిన ధైర్యశాలి లంబాడ మహాపోరాట యోధుడు జాటోతు ఠాను నాయక్ స్థూపానికి ధర్మపురంలో పూలమాలవేసి నివాళు లర్పించిన సిహెచ్ రాజారెడ్డి, సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమే రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేక మంది ముస్లింలు చిత్రహింసలకు గురయ్యారన్నారు. 4500 మంది కమ్యూనిస్టులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17న హైదరాబాదులో నిర్వహించనున్న బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక కర్షక శ్రామిక నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు సాయుధ పోరాట విలీనదినోత్సవాన్ని ఎందుకు ధైర్యంగా జరుపడం లేదో అర్థం కావడం లేదన్నారు. స్వచ్ఛందంగా జరిగిన పోరాటాన్ని కొంత మంది కావాలని మతం రంగు పులుముతున్నారని విమర్శించారు. రానున్న తరాలకు తెలంగాణ వీరచరిత్ర అందకుండా చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. బీజేపీ ఉచ్చులో పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశంలో కార్మిక కర్షక శ్రామిక జనరాజ్య స్థాపనకు ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. హింస, వెట్టి చాకిరి, అణచివేత నుండి పుట్టిన చైతన్యమే తెలంగాణ సాయుధ పోరాటమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతాంగ సహాయ కార్యదర్శి బిల్లా తిరుపతిరెడ్డి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ మండల ఇన్చార్జ్ చొప్పరి సోమయ్య బెజగం ఎల్లయ్య ఏఐటియుసి యాకూబ్ శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ సుజిత్ ఏఐవైఎఫ్ ప్రశాంత్ జిల్లా సమితి సభ్యులు కావటి యాదగిరి రావుల సదానందం మండల సిపిఐ నాయకులు ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

## - గానుగపహాడ్ గ్రామస్తుల రాస్తారోకో
## - గానుగపహాడ్ గ్రామం నుండి భారీ వాహనాలు వెళ్ళవద్దు

**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 13):-** జనగామ నుండి హుస్నాబాద్ వెళ్లే దారిలో గానుగుపహాడ్ వద్ద తాత్కాలికంగా వేసిన రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకు పోవడంతో హుస్నాబాద్ వెళ్లే బస్సులు, లారీలు గ్రామంలో నుండి వెళ్లడంతో గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మరియు వాగు మీద ఉన్న వంతెన కూలిపోయే ప్రమాదం ఉన్నందున దడిగ సందీప్ ఆధ్వర్యంలో గ్రామస్తులు రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. ఈ రాస్తారోకోకు సంఘీభావం తెలిపిన గానుగుపహాడ్ చిట కోడూరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ కలెక్టర్, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్లక్ష్యం,మొద్దు నిద్ర,వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. తాత్కాలికంగా వేసిన రోడ్డు మీద ఇటీవల గూగుల్ మ్యాప్ పెట్టుకొని వచ్చిన కార్ కల్వర్టు లో పడిపోయినది అని తరువాత లారీ పడిపోయినది అని నిన్న మొత్తం రోడ్డు కొట్టుకుపోవడం జరిగినది అని శాశ్వత పనులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి అని అన్నారు. దడిగే సందీప్ మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికలలో గెలవడానికి 150 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాడు అని కొమ్మూరి ప్రతాపరెడ్డి 100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు ఎన్నికల కోసం అని మరి 109 గ్రామాలకు వెళ్లే దారిలో వంతెన కోసం చేరి ఒక కోటి రూపాయలు ఖర్చు చేస్తే బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుంది అని అన్నారు కానీ స్థానికేతరులు అయిన ఇద్దరు జనగామ మండల ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు అని అన్నారు. కలెక్టర్ కి బతుకమ్మ కుంట మీద అన్న శ్రద్ధ వేల వాహనాలు వెళ్లే హుస్నాబాద్ రహదారి మీద లేక పోవడం బాధాకరం అని కలెక్టర్ కమిషన్ లు వచ్చే బతుకమ్మ కుంట మీద శ్రద్ధ పెడుతున్నారు అని ఆరోపించారు. కన్నెబోయిన బాలరాజు మాట్లాడుతూ కాంట్రాక్టర్ చేస్తున్న నాసిరకం పనులతో ప్రమాదాలు జరుగుతున్నాయి అని విమర్శించారు మొన్న కాంట్రాక్టర్ ఉదయం నుండి సాయంత్రం వరకు పనులు చెపించారు అని సాయంత్రం పడిన వర్షానికి రోడ్డు కొట్టుకుపోయింది అని పనిమంతుడు పని చేస్తే పిల్లి తొక తాకితే పందిరి కూలిపోయిన చందంగా ఉన్నాడు అని అన్నారు. మా గ్రామం లో నుండి భారీ వాహనాలు రావద్దు అని వస్తె ఉన్న బ్రిడ్జి కూలిపోతే తమకు వ్యవసాయ బావుల వద్ద కు వెళ్ళడానికి రోడ్డు ఉండదు అని అన్నారు. ఇప్పటికీ అయినా ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికుల కు,గ్రామస్తుల సమస్యలు తీర్చాలి అని లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కొర్ర కాల్ రాం, రైతులు,యువకులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో జూనియర్ కళాశాల అటెండర్ మృతి



**మరిపెడ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్(సూర్య):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అటెండర్ జిన్నే అవిలయ్య (43) గత ఏడాది రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అప్పటినుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో అనారోగ్యం మరింత క్షీణించి శనివారం తెల్లవారుజామున అవిలయ్య మృతి చెందాడు. మృతుడు గతంలో మరిపెడ తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏగా విధులు నిర్వహించాడు. గత ప్రభుత్వం చేసిన రెవిన్యూ శాఖ ప్రక్షలను భాగంగా మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అటెండర్ గా నియామకం అయ్యాడు. అవిలయ్య స్వగ్రామం మరిపెడ మండలంలోని వీరారం కాగా మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన బీసీ కమిషన్ చైర్మన్



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 13):-** బీసీ కమిషన్ నియమించి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంతన్న ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, రంగు బాలలక్ష్మి. ఈ సందర్భంగా ఏడాది కాలంలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, తదితర అంశాలపై చర్చించారు. ప్రత్యేకంగా కులగణన, బీసీ లకు 42 శాంతం రిజర్వేషన్ గురించి చర్చించారు. కులగణన జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయం. ఇంతటి బృహత్ కార్యక్రమాన్ని విజయవంతంగా తెలంగాణాలో నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. భువనగిరి ఎంపీ కిరణన్న కూడా కమిషన్ చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బీరప్ప కురుమ కుల సంఘం చెన్నారావుపేట మండల అధ్యక్షుడిగా కుండే కుమారస్వామి



**చెన్నారావుపేట, ఏప్రిల్, 13 మేజర్ న్యూస్ సూర్య** నర్సంపేట బీరప్పకుల సంఘం కమిటీల్లో భాగంగా సంఘం బాధ్యులు ఎలక్షన్ ఇంచార్జ్ అమ్మ రాజేష్, బండి రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి కంకల రాజు ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల బీరప్ప కురుమ కుల సంఘం అధ్యక్షుడిగా కుండే కుమారస్వామిని,గౌరవ అధ్యక్షులుగా బుర్రి యాదగిరి ఉపాధ్యక్షులు ఈర నవీన్కార్యదర్శి చిట్టె కుమారస్వామి, కోశాధికారి సిద్దన రమేష్, ముఖ్య సలహాదారులు మరాఠి కట్టయ్య,కెంచ అనిల్, మరాఠి రవి,కోరే రవి,మొర్రి వాసు మేడి రమేష్ ,కోరే శివకుమార్ లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లొ అమీనాబాద్ మాజీ ఎంపీటీసీ కడారి సాయిలు, అమీనాబాద్ గ్రామ ఇంచార్జి మరాఠి రాజు,రాములు,మండల రాజకుమార్ పాల్గొన్నారు.

# జిల్లా ఆర్ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కేసముద్రం,సెప్టెంబర్ 13:** ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో,రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో జిల్లా కేంద్రంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 60 నుండి 70 మంది ఆర్ఎంపీలు రక్తదానం చేశారు. ఈ శిబిరానికి జిల్లా ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ వరప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి గౌరవ అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అన్నారు. రోగులకు ప్రథమ చికిత్స చేయడంలో ఆర్ఎంపీ, పీఎంపీలు చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు.ఆర్ఎంపీ, పీఎంపే వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గౌరోజు రవీంద్రా చారి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, కేసముద్రం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం సెప్టెంబర్ రెండవ శనివారం నాడు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఆర్ఎంపీ రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేసి ఉన్నత వైద్య సేవల కోసం రోగులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సూచించారు. ప్రతి పౌరుడు ప్రథమ చికిత్స చేయడం నేర్చుకోవాలని వారు తెలిపారు. ప్రస్తుతం డెంగ్యూ వ్యాధి ప్రబలుతున్నందున బాధితుల ప్రాణాలు కాపాడేందుకే రక్తదాన శిబిరం నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ కేసముద్రం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... కేసముద్రం మండలం నుండి ఆర్ఎంపీలు రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషదాయకం అన్నారు. కేసముద్రం మండలం నుండి రక్తదానం చేసిన సుమారు 15 మంది ఆర్ఎంపీలకు పిల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన అధ్యక్ష,కార్యదర్శులు పలువురు ఆర్ఎంపీలు పాల్గొన్నారు.




# కామ్రేడ్ నల్ల మల్లయ్య పార్థివదేహానికి నివాళులు

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు
## - కొడకండ్ల ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు

**దేవరుప్పుల సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ నల్ల మల్లయ్య అనారోగ్యంతో మరణించగా శనివారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు. సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం కలిగిన నల్ల మల్లయ్య ఆనాడు రైతుకూలీలు కార్మికుల కోసం ఉధృతంగా జరుగుతున్న ఉద్యమాలకు ప్రముఖ పాత్ర వహించిన పోరాట పటిమగల నాయకుడని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 13):-** జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు లో ఉన్నటువంటి హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలి చిల్లా వద్ద ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు యాకుబ్ షా వలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనగామపట్టణంతోపాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుతో సందల్ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు నిర్వాహకులు మాట్లాడుతూ ఇక్కడ ఎవరు ఏం కోరికల కోరుకున్న నెరవేరుతున్నాయి కాబట్టే ఈ యొక్క దర్గాకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఇక్కడ కులమతాలు బేధం లేకుండా భక్తులు దర్శించుకుంటారని జనగామ జిల్లా కాకుండా పక్క జిల్లాల నుండి కూడా కులమతాలకు అతీతంగా భక్తులు ఈ ఉత్సవాల్లోపాల్గొన్నారని ప్రతిసారి ఇట్టి ఉర్సు ఉత్సవాలు మత సామరస్యం వెల్లువిరిసేలా జరుగుతాయని వారు తెలిపారు ఈసారి దాదాపు 1000 మందికి పైగా భక్తులు ఈసారి ఉత్సవాల్లో పాల్గొన్నారని వారు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన తోటి స్నేహితులు



**గూడూరు సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్( సూర్య):** మండలంలోని చంద్రు గూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సొప్పరి రమేష్, ఎండి యాకుబ్ పాషా, (లడ్డు పాషా) కుటుంబాలకు మృతులు సొప్పరి రమేష్ యాకూబ్ పాషా ల 1991-92 ఎస్ఎస్సి బ్యాచ్ తోటి క్లాస్మేట్స్ అందరూ . ముందుగా రెండు కుటుంబాలను కలిసి వారి ఇంటి వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటామని హాజరైన స్నేహితులు ప్రకటించారు అనంతరం ఒక్కో కుటుంబానికి 50వేల రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు కలిపి మొత్తంగా ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో మృతుల క్లాస్మేట్స్ ఎండి కాసిం, కొనకంచి నాగమల్లేశ్వరరావు ,కోరే పాపయ్య, నేరెళ్ల వేమన, బత్తుల లక్ష్మణ్, పింగిలి సాయి రెడ్డి,నూకల ఉపేందర్ ,చల్ పూరి శ్రీశైలం, మండల శ్రీనివాస్ ,చిన్నబోయిన లక్ష్మణ్ ,ఈసం రమేష్ ,జనగాం రాజు ,చుంచా బాలయ్య ,సదువాల వీరస్వామి ,ఎండి యాకుబ్ బలి ,జి సత్యం , ఓరుగంటి విజయ్ కుమార్, సిహెచ్ దాసు దొడ్డ రమేష్ ,పొడి శెట్టి సురేష్ ,బేతం లక్ష్మీనారాయణ మాలోత్ రెడ్యా రాజారాం, పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



**ఎనమాముల సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య :** వర్ధన్నపేట శాసనసభ్యులు కే అర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అరుణాకర్ ఆధ్వర్యంలో మూడవ వ డివిజన్ పైడిపెల్లి లో ని తాళ్ల గూడెం కు చెందిన బొౖరా రాజయ్య ఇటీవల అకాల మరణం చెందారు. వీరి కుటుంబాన్ని అరుణాకర్ పరామర్శించి వారి కుటుంబనికి 50కేజీ ల రైస్ బ్యాగ్ ను అందజేశారు. కార్యక్రమంలో జన్ను సుదర్శన్ , జన్ను బాబు, చిలుక శ్యామ్ గాడ్ సన్ ఐలయ్య, కళ్యాణ్ పాల్గొన్నారు

# వికలాంగుల మహాధర్నాను విజయవంతం చేయండి

- వృద్ధుల వితంతువుల చేయూత పెన్షన్ 4000,లకు వికలాంగుల పెన్షన్ దారులకు 6000,పెంచాల్సిందే
- ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి అంబేద్కర్ మాదిగ



**జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 13 ):-** జనగామ నర్మెట మండలం వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 15న మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి అంబేద్కర్ మాదిగ అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలోని నర్మెట మండలంలోని గండీరామారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాల బాలస్వామి మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొంపెల్లి అంబేద్కర్మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగా ఈ నెల 15న అన్ని మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాధర్నలను విజయవంతం చేయాలి ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నర్మెట మండల నాయకులు కాసు కనకయ్య,బెల్లి కానుకయ్య,తుప్పుడు కొమురయ్య, చెవుల కుమార్, మల్లం నాగేయ్య,తుప్పుడు రామచంద్రం. గద్దల వెంకటేయ్య,చెవ్వుల పర్వతాలు. తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను రద్దుపరిచే ప్రక్రియలో భాగమే

# నాలుగు లేబర్ కోడ్స్ చట్టాల అమలు

- ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు
- కేసముద్రం మండల కేంద్రంలో ప్రారంభమైన ఐఎఫ్ టి యు రాష్ట్ర శిక్షణ తరగతులు



**కేసముద్రం, సెప్టెంబర్ 13:** దేశ సంపద సృష్టికర్తలైన కార్మిక కర్షక వర్గాల హక్కులను రద్దు పరిచే ప్రక్రియలో భాగమే నాలుగు లేబర్ కోడ్స్, మూడు వ్యవసాయ సాగు నల్లచట్టాలు అని ఐఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు ఉన్నారు.కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర ఫంక్షన్ హాల్లో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ అధ్యక్షతన ప్రారంభమైన ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను వెంకటేశ్వర రావు ప్రారంభించారు. శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు సంస్థ సుత్తి కొడవలి జెండాను రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ ఎగురవేయగా సుదీర్ఘకాలం విప్లవ కార్మికుల ఉద్యమ నిర్మాణానికి కృషి చేసి ఇటీవల అమరత్వం పొందిన ఐ హేవ్ టు యు జాతీయ నాయకులు కామ్రేడ్ రాజ్ సింగ్ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి లక్ష్మయ్య తదితరులకు నివాళులర్పిస్తూ సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించే ఉద్యమాలు ముందుకు వస్తున్న నేపథ్యంలో ఆ ఉద్యమాలను అణిచి వేయడానికి, బాధిత ప్రజా సమూహాల ప్రజాస్వామిక హక్కులను ప్రధానంగా జీవించే హక్కును హరించే కుట్రలో భాగమే మూడు నూతన నేర చట్టాలు కేంద్ర ప్రభుత్వం ముందుకు తెచ్చింద న్నారు.దేశంలో 50 కోట్లమంది కార్మిక వర్గంలో కేవలం ఆరు లేదా ఏడు శాతంగా ఉన్న సంఘటిత కార్మికులకు మాత్రమే వర్తించే కొద్దిపాటి చట్టాలను సైతం రద్దు పరచి నాలుగు లేబర్ కోర్స్ తేవడం ద్వారా కార్మికుల సంక్షేమం, ఉపాధి, ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని వారికి ఉన్న చట్టబద్ధ హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతు, వ్యవసాయ కార్మికుల, రైతు కూలీల ఉపాధి భద్రత తో పాటు రైతులకు భూమిపై హక్కు లేకుండా చేసే మోడీ ప్రభుత్వం చట్టాలను చేసి అమలు చేయడానికి ప్రయత్నా లను ముమ్మరం చేసిందని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాద దేశాలు తమ దేశాల్లో ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమిం చడానికి స్థానిక యుద్ధాల కు ఎగదోచేసే చర్యలకు పూనుకొంటుందని అన్నారు. రానున్న కాలంలో కార్మిక వర్గం మరింత గడ్డు కాలాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని వారి సంక్షేమం హక్కులు మరింత సంక్షేమానికి గురవు తాయని ఐఎఫ్టియు ఇండియా ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య సందేశం ఇచ్చారు.ఈ శిక్షణ తరగతులకు ముఖ్య ఆహ్వానితులుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు హాజరుకాగా, ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు హెచ్ లింగ్యా, శివారపు శ్రీధర్, ఏపూరి వీరభద్రం, కోటేష్ పాల్గొన్నారు.



## రహదారి భద్రత లోపాలను పరిశీలించిన ఆక్సిడెంట్ రిజల్యూషన్ బృందం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య):** శనివారం ఆత్మకూరు పరిసరాల్లోని జాతీయ రహదారి 163 కట్టింగ్ పాయింట్లో, ఎన్ఎస్ఆర్ పాల పంపిణీ కేంద్రానికి సమీపంగా ఉన్న ప్రమాద ప్రాంతాన్ని అధికారులు పరిశీలించారు. ప్రమాద నివారణ చర్యల కోసం ఏర్పాటు చేసిన ప్రమాద పరిష్కార బృందంలో ట్రాఫిక్ భద్రతా పరిశీలకుడు శ్రీనివాస్, పోలీస్ ఉపనిరీక్షకులు మరియు బృంద సభ్యులు, వాహన తనిఖీ అధికారి రమేష్ నాయక్, జాతీయ రహదారి నిర్మాణ శాఖ అధికారి, పర్కాల్ డిపో నిర్వహణాధికారి, ఎన్ఎస్ఆర్ పాలు పంపిణీ కేంద్ర నిర్వహణాధికారి పాల్గొన్నారు. ఈసందర్శన సందర్భంగా, రహదారిపై కంపన గీతలు( వైట్ లైన్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్) లేకపోవడం, సరైన వెలుగులు లేకపోవడం, సౌర శక్తితో పనిచేసే సంకేత దీపాలు పనిచేయకపోవడం, వేగాన్ని నియంత్రించేందుకు సరైన సూచిక పలకలు లేకపోవడం వంటి లోపాలను బృందం గుర్తించింది. వీటిపై వెంటనే చర్యలు తీసుకునేందుకు జాతీయ రహదారి నిర్మాణ శాఖ అధికారులకు వ్రాతపూర్వకంగా సమాచారం అందించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదాలు తగ్గేలా తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

## డ్రగ్ ఫ్రీ దేశంగా భారతదేశాన్ని రూపుదిద్దుదాం

- బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి మదన్లాల్
- బిజెపి సేవా పక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**నెల్లికుదురు సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్(సూర్య)** యువతనుమత్తు పదార్థాల బానిసల పడకుండాడ్రగ్ ఫ్రీ దేశంగా భారతదేశాన్ని రూపుదిద్దుకుందామని బిజెపిజిల్లాప్రధాన కార్యదర్శి మదన్లాల్ అన్నారు. శనివారం జిల్లా అధ్యక్షులు వల్లభువెంకటేశ్వర్లు ఆదేశాలమేరకు మండలకేంద్రంలోని గెస్ట్ హౌస్ లో మండల అధ్యక్షులు చందురాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీజన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ మొదలు15 రోజులపాటుజాతీయ స్థాయిలోసేవ పక్షం నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవాపక్షం కార్యక్రమంలో స్వచ్ఛభారత్, భారతదేశాన్ని డ్రగ్ ఫ్రీ దేశంగామార్చే విధంగా యువకులను మత్తు పదార్థాలబారిన పడకుండా,మాదక ద్రవ్యరహిత దేశంగా రూపుదిద్దుకుందామని పిలుపునిచ్చారు.యువకులు చెడు అలవాట్లకు దూరంగాఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవపక్షం కన్వీనర్ చట్ల సంతోష్ కుమార్,కో కన్వీనర్లు బాదావత్ సురేష్, ముస్తఫా,జనరల్ సెక్రెటరీరాసయాకిరెడ్డి,మండల ఉపాధ్యక్షులుకుక్కల ఐలయ్య,వంగాల రామచంద్రు, మండల నాయకులుదుస్స యాకయ్య,గుగులోతు సుందర్,బూత్ అధ్యక్షులుతోట సురేష్,రొయ్యల చంటి,బొబ్బల కృష్ణ,జిల్లకయాకయ్య,తుమ్మశ్రీను, శ్రీపాల్ రెడ్డి,జవహర్లాల్,మనోజ్,గోపగాని శ్రీను పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి



**నెల్లికుదురు సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్(సూర్య)** మండల కేంద్రానికి చెందిన వీరగానే మల్లేష్ తల్లి రాధమ్మ(80) అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శనివారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వీరగాని రాధమ్మ ఒక్కతే ఇంట్లో ఉంటుందని శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలోగుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి వచ్చి బంగారం కోసమో, మరేతర కారణాలతో తన తల్లిని చంపి బావిలో పడేసినట్లు తెలిపారు. రాధమ్మ కొడుకు మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కటక్షాపూర్ చెరువు మత్తడి నీరు జాతీయ రహదారికి అంతరాయం

## - ట్రాఫిక్ నియంత్రణలో స్థానిక పోలీసులు

**ఆత్మకూరు సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య) :** శనివారం ఆత్మకూరు మండలంలోని కటాక్షాపూర్ జాతీయ రహదారి పైన ఈ మధ్యన కురిసిన భారీ వర్షం కారణంగా జాతీయ రహదారి 163 కటక్షాపూర్ వంతెనపై సుమారు 10 అంగుళాల ఎత్తు మేర నీరు ప్రవహిస్తోంది. ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి సహాయక చర్యల్లో భాగంగా వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. వంతెనపై ఏర్పడిన గుంతలను తాత్కాలికంగా స్టోన్ డస్ట్ (చిప్స్)తో నింపి వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టామన్నారు.





# మానవ సంబంధాలు రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## - ప్రముఖ రీడర్, టీచర్ సుమిత్రాదేవి




**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య):** నేటి ఆధునిక సమాజంలో మానవ సంబంధాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ప్రముఖ రీడర్ సుమిత్రా దేవి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భవిష్యత్తు స్వప్నమనే పేరుతో విద్యార్థులకు సుమిత్రా దేవి ఒక సృజనాత్మకమైన సందేశాన్ని అందించారు. మనిషి జీవితం ఒక ప్రవాహం అని కష్టం, మానవ సంబంధాల విలువ తెలుసుకున్నప్పుడు మనిషి భవిష్యత్తు తెలుస్తుందని అన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ పాజిటివ్ ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ నరసింహారెడ్డి, కళాశాల కార్యదర్శి ప్రతాపరెడ్డి, ప్రిన్సిపల్ శ్రీకాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**దేవరుప్పుల సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య):** కడుపు నొప్పి భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎండి అజార్ అహ్మద్ (32) గత ఒక సంవత్సరం నుండి కడుపు నొప్పితో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అయితే శనివారం మధ్యాహ్నం భరించలేని కడుపు నొప్పి రావడంతో ఇంటి దగ్గర ఎవరూ లేని సమయంలో వంట గదిలోకి వెళ్లి డోర్ లాక్ చేసుకొని ఐరన్ పైపులకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి గాఫర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

# వైన్స్ షాప్‌లను తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్ఐ పద్మ



**కొడకండ్ల,సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య):** కొడకండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి రెండు వైన్ షాపులను శనివారం ఎక్సైజ్ ఎస్ఐ పద్మ తనిఖీ చేసారు. తనిఖీలో భాగంగా విరమణ కోరగా,సాధారణంగా వైన్స్ షాపులనుతనికి లు చేయడం జరిగిందని, రికార్డుల పరిశీలన,స్టాక్ నిల్వ,గతంలో అమ్మిన సరుకు వివరాలు చేకరించామనీ, ఆమె తెలిపారు. స్థానికం వైన్స్ షాప్ ల ముందు ఉన్న మందు ప్రియులు, ఎస్ఐకి షాప్ లో దొరకని బీర్లు బెల్ట్ షాపులో విచ్చలవిడిగా దొరుకుతున్నాయి.మాకు వైన్స్ షాప్ లైట్ బీర్లు ఇస్తా లేరని, ఐబీ క్వార్టర్లు వైన్ షాప్ లో ఇస్తలేరనీ ఆవేదన వ్యక్తం చేసారు. పేరుకు మాత్రం మండల కేంద్రంలో రెండు వైన్ షాపులు ఉన్నట్లే కానీ మందు బాబులకు సరిగ్గా బీర్లు మరియు ఇతర మందు లభించడం లేదు అని వాపోయారు.రికార్డు ల ప్రకారం నిల్వలు,సక్రమంగా ఉన్నాయని మీ అభ్యంతరాలను పై అధికారులు ధృష్టికీ తీసువెలుతాననీ ఆమె తెలిపారు.

# మాణిక్యాపూర్‌లో ఆరోగ్య శిబిరం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య):** భీమదేవరపల్లి మండలంలోని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని మాణిక్యపూర్ గ్రామంలో శనివారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రుబీనా, డా. రెహమాన్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, దోమకాటు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మోహన్, ఏఎన్ఎం రఫత్, ఆశా కార్యకర్తలు లక్ష్మి, భాగ్య పాల్గొన్నారు.

# పరీదుల భాస్కర్ భార్య ధనలక్ష్మికి పరామర్శ

## - కల్లుగీత కార్మిక సంఘం నాయకులు



**దేవరుప్పుల సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని రాంభోజీగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరీదుల భాస్కర్ భార్య ధనలక్ష్మికి ప్రమాదవశాత్తు కుడిచేయి విరగగా చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కంకటి రాజన్న జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు గనగోని రమేష్ బస్వగాని మహేందర్ బుషిగంపుల సమ్మయ్య వడ్లకొండ వెంకటేష్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ మొలుగూరి సంతోష్ నారగోని లింగమూర్తి తదితరులు పాల్గొని వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ధైర్యాన్ని అందించారు.

# పద్మశాలి ప్రతిభ పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం

## - పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్




**వరంగల్ లీగల్ :సెప్టెంబర్ 13:** మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా పద్మశాలి ప్రతిభ పురస్కారాలను ఈ నెల 28న ప్రదానం చేయనున్నట్లు పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిదులుగా పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, పద్మశాలి ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు శ్యామ్ కు ఆహ్వానాన్ని అందించి,ప్రతిభ పురస్కారం పోస్టర్ ను శివనగర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్వినర్ గోషికొండ సుధాకర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా లో పద్మశాలి, విద్యార్థులు, ఎస్ఎస్సి, ఇంటర్, జె ఈ ఈ, నీట్, లలో ప్రతిభ కనబరిచిన వాళ్ళు ఈ నెల 20 వరకు, దరఖాస్తులు, ప్రతిభ గ్రాఫిక్స్ వరంగల్ రాధిక థియేటర్ దగ్గర, ప్రగతి గ్రాఫిక్స్ హన్మకొండ చౌరస్తా వద్ద, సమర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, ప్రతిభ అవార్డ్స్ కో కన్వీనర్స్ ధర్మపురి రాజగోవిందు, బైరి శ్యాంసుందర్, దిడ్డి అనిల్, మాటేటి సంతోష్, వట్నాల సత్యనారాయణ, ఆడెపు శ్యామ్ (వందన స్కూల్ ), కోడం శ్రీధర్, బత్తుల సత్యం, అశోక్, గుండేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ దివస్

- హిందీ భాష మన రాజ్య భాష మనదేశంలో అత్యధిక ప్రజలు మాట్లాడుతారు
- ఎం జె పి పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత
- హిందీ అందరినీ కలుపుతుంది మన సంస్కృతిని కాపాడుతుంది
- హిందీ ఉపాధ్యాయురాలు అతహర్ ఫాతిమా



**ఆత్మకూరు సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య):** శనివారం ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు శివారులో గల మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో హిందీ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు అయిన అత్తర్ ఫాతిమా ను శాలువా కప్పి సత్కరించారు.ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ హిందీ భాష మన రాజ్య భాష,మన దేశం లో అత్యధిక ప్రజలు హిందీ భాషలో మాట్లాడుతారు.హిందీ హమారీ శాన్ హై,భారత్ కి పహచన్ హై అని కొనియాడారు.అదేవిధంగా హిందీ ఉపాధ్యాయురాలు అయిన అత్తర్ ఫాతిమా మాట్లాడుతూ హిందీ ఏకత మే జోడ్ నే వాలి కడి హై, హిందీ ప్యారి భాషా హై,హిందీ కో అప్నయింగే సంస్కృతి కో బచయింగే. హిందీ భాష అందరినీ కలుపుతుంది,మన సంస్కృతిని కాపాడుతుంది.ప్రపంచంలో మాట్లాడే ప్రముఖ భాషలలో హిందీ కూడా ఒకటి అని హిందీ భాషను కొనియాడారు. అలాగే విద్యార్థులు హిందీలో పాటలు పాడి నృత్యాలు చేశారు.

# నీటిని శుద్ధి చేయాలి



**జనగామ టౌన్ సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య** జనగామ కలెక్టర్ కి మరియు మున్సిపల్ కమిషనర్ కి స్థానిక ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చిటకోడూర్ డ్యాంనీరుని ప్రజలు తాగే విధంగా నీటిని శుద్ధి చేయాలి ప్రజలకి కలుషితమైన నీరు రావడం వల్లన వాళ్లకి చర్మవ్యాధులు మరియు రోగాల బారిన పడుతున్నారు. అదేవిధంగా మినరల్ వాటర్ కొనుక్కొని తాగడానికి పేద ప్రజలకి మధ్యతరగతి ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉంది ఒక్కొక్క ఇంటి నుంచి పది నుంచి 20 రూపాయలు ఖర్చు అవుతున్నాయి కావున పేద ప్రజలకి ఇబ్బంది అవుతుంది నీరుని శుద్ధిగా ఇస్తే ప్రజలకి బాగుంటుంది ఇప్పటికైనా ప్రజలు మరియు నాయకులు చిటకోడూర్ డ్యామ్ నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందించాలని జనగామ అమ్మ ఫౌండేషన్ వారు కోరుతున్నారు.

# రైతు ఆగ్రోస్ కేంద్రాలలో యూరియా పేర రైతులను దోపిడీ

- 270 రూపాయలకు అమ్మవలసిన బస్తా 310 అమ్మిన పట్టించుకోని అధికారులు
- రాజకీయ నేతలకు చెందిన ఆగ్రో కేంద్రాల నుండి యూరియా అక్రమ తరలింపు

**నడికుడ సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య:** భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో రైతులకు మంజూరు చేయవలసిన ఆగ్రోస్ సేవా కేంద్రాలు గతంలో ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకుల బినామీలకు రైతు ఆగ్రోస్ కేంద్రాలు నడికుడ మండలం తో పాటు ఇతర ప్రాంతాల్లో మంజూరు చేశారు. ఆగ్రోస్ కేంద్రాలు మంజూరు కాగా కొందరు ప్రారంభించగా మరికొందరు ముందుకు రాకపోవడంతో ప్రారంభం కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా మంజూరు ప్రాథమిక సహకార సంఘాలు రైతు ఆగ్రోస్ కేంద్రాలకు మాత్రమే యూరియాను పంపిణీ చేస్తున్నారు. 270 రూపాయలకు ఇవ్వవలసిన యూరియా 300 నుండి 350 వరకు అమ్మకాలు సాగిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మీసేవ కేంద్రాల నుండి ఉదయం అర్ధరాత్రి వేళ అక్రమంగా 350 రూపాయలకు చొప్పున అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రజా ప్రతినిధులకు అధికారులకు యూరియా అధిక ధరలకు అక్రమంగా వసూలు చేసి రైతులకు దోపిడీకి గురి చేస్తున్నారని తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. గత రెండు రోజుల క్రితం నడికుడి మండలంలోని ఒక ఆగ్రోస్ కేంద్రంలో ఉదయం ఒక రాజకీయ నేతకు సంబంధించిన వ్యవసాయ ట్రాక్టర్ లో 30 బస్తాల యూరియా తరలిస్తుండగా యూరియా కోసం వచ్చిన రైతులు మాకు ఒకటే బస్తా ఇచ్చి ఆ ట్రాక్టర్ లో 30 బస్తాల యూరియా ఎందుకు వేస్తున్నారని రైతులు ప్రశ్నించగా అధికారులు చెప్పిన కాబట్టి నేను వేస్తున్నానని మీసేవ కేంద్రం నిర్వాహకుడు రైతులతో నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్టు సమాచారం. ఆగ్రోస్ కేంద్రాల నుండి 350 రూపాయల చొప్పున యూరియా బస్తాలు బ్లాక్లో కొనుగోలు చేసిన కొందరు అక్రమార్కులు ఒక్కొక్క యూరియా బస్తాకు 400 నుండి 500 వరకు అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. పనులు మానుకొని ఆగ్రోస్ సేవా కేంద్రాల వద్దకు వెళ్లిన ఒక బస్తాకు మించి రాకపోవడంతో రైతులు పంటలను కాపాడుకునేందుకు 500 సైతం చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం.ఆగ్రోస్ కేంద్రాలకు వచ్చిన యూరియా బస్తాలు ఎన్ని రైతులకు ఆధార్ పాస్బుక్ తో పంపిణీ చేసిన బస్తాలు విచారణ జరిపించాలి . మండలంలోని అగోస్ కేంద్రాలకు ప్రభుత్వం నుండి వచ్చిన యూరియా బస్తాలు పంపిణీ చేసినవి ఎన్ని సమగ్ర విచారణ జరిపించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.




# భవేష్ చంద్ర జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య :** హన్మకొండ భీమారం పరిధి లోని శ్రీ శుభం కళ్యాణ వేదిక నందు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వ్యక్తిగత సహాయకుడు కురిమిండ్ల రాకేష్ – హర్షిత గార్ల కుమారుడు భవేష్ చంద్ర మొదటి సంవత్సర జన్మదిన వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు పాల్గొని చిన్నారి చిరంజీవిని టెస్కాబ్ ఛైర్మన్ మార్నెనీ రవీందర్ రావు తో కలిసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఐనవోలు దేవస్థానం ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, నాయకులు పత్రి భాను ప్రసాద్, దేవరకొండ అనిల్, రవి యాదవ్ తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదే

- తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదు
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు
- జనగామలో ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు

**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్,** నిజాం రాచరికాన్ని ఓడించిన చరిత్ర ముమ్మాటికి కమ్యూనిస్టులదే అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం జనగామలో తెలంగాణ టైగర్ నల్ల నర్సింలు విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జనగామ సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ, సిపిఐ నాయకత్వం వహించిన తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడి నైతిక హక్కు బిజెపికి లేదని మండిపడ్డారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల అరాచకాలు ఆగడాలు సహించలేని సాధారణ ప్రజల సైతం బందూకులు చేతబట్టి సాయుధ పోరాటం చేసి భూస్వామ్య వ్యవస్థ మెడలు వంచారని గుర్తు చేసారు. మహత్తరమైన సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాలుగువేల మంది తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. వెట్టి చాకిరి వ్యవస్థ రద్దుకై పౌర ప్రజాస్వామిక హక్కుల సాధనకై సాగిన ఈ మహోజ్వలమైన ఉద్యమ ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదని అన్నారు. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగిందని,ఇంతటి సాహసం, అమరత్వంతో కూడిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఉద్యమంలో పాల్గొనని బిజెపి ఇవ్వాలా ఇది హిందూ ముస్లిం మధ్యల జరిగిన సంఘర్షణగా చిత్రీకరించి భవిష్యత్తు తరాలకు తప్పుడు చరిత్రను అందిస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఆగ్రహం వ్యక్తం చేసారు. భూస్వాముల ప్రయోజనాలు కాపాడటం కోసం ప్రజలపై అణచివేత కొనసాగించటం కోసం మాత్రమే రజాకార్ల సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్న ఈ చరిత్రపై తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తూ సినిమాల ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాద శక్తులపై తమ భావాజాల పోరాటం ఉదృతం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య,జిల్లా నాయకులు కావటి యాదగిరి, చామకూర యాకూబ్,చింతకింది అరుణ,పాల్గొన్నారు.

